

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 194 | ఎడిటర్ : బరిగెల శివ | మంగళవారం 10, జూన్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్










# ప్రజా పాలన పదునెక్కనుందా!







- మంత్రివర్గ విస్తరణతో సామాజిక న్యాయం జరిగినట్టేనా !
- ఉద్యమకారులను ఊరించిన మంత్రి పదవులు ఎక్కిరించాయి
- విజయశాంతి అద్దంకి దయాకర్ తీన్మార్ మల్లన్న లకు దక్కని మంత్రి పదవులు
- మంత్రి పదవుల కోసమే కులాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టారా!
- మంత్రి పదవిలో ఉన్న పవర్ అధికార హెూదాల్లో కొరవడుతుందా!
- మంత్రుల సేవలకు నిధులు సమపాల్లుగా అందుతున్నాయా
- ప్రజాసేవలో ఆశించిన స్థాయి ఫలితాలను కనపరుస్తున్నారా
- అధికారుల తీరు పట్ల ప్రజల్లో ఎక్కడలేని అవిశ్వాసం
- సొంత సామాజిక వర్గ ప్రజలే ఘోషిస్తున్నారు
- తెలుగు రాష్ట్రాల్లో ప్రజలకు తిప్పలు ఎక్కువవుతున్నాయి : డాక్టర్ బరిగెల శివ



డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం జరిగిన మంత్రివర్గ విస్తరణతో సామాజిక న్యాయాన్ని పాటించామని కాంగ్రెస్ ప్రభుత్వం ఆనందాన్ని వ్యక్తపరుస్తూ ప్రజాపాలనకు దీటుగా దళిత బహుజనులకు మంత్రి పదవులు కేటాయించడంతో ప్రజల విశ్వాసానికి మరింత చేరువైనట్లుగా కాంగ్రెస్ పార్టీ గొప్పతనంగా భావిస్తుందని డాక్టర్ బరిగెల శివ అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం కొనసాగుతున్న అన్ని ప్రభుత్వ అధికారిక నామినేటెడ్ పదవులలో ఎక్కువ శాతం అగ్రవర్ణాలు కొనసాగుతున్నారన్నారు.ప్రస్తుతం కొనసాగుతున్న మంత్రుల్లో ఎక్కువ శాతం నామమాత్రపు మంత్రులుగానే కొనసాగుతూ పాలన విషయాలలో అధికార విషయాలలో పవర్ విషయాలలో అనుకున్న స్థాయి ఫలితాలను రాబట్టలేకపోతున్నారన్నారు.ప్రజాసేవ పట్ల మంత్రిత్వ శాఖ కేటాయిస్తున్న నిధులు వివిధ శాఖలను పరిశీలించినట్లయితే చాలా వ్యత్యాసాలు కనిపిస్తాయన్నారు.కేవలం రెడ్డి సామాజిక వర్గానికి చెందిన కులానికి ఆరు మంత్రి పదవులు కేటాయించుకొని పరిపాలన కొనసాగిస్తుండగా గతంలోని బీఆర్ఎస్ పాలనలో కుటుంబ పాలనకు మంత్రి పదవులు కేటాయించి తెలంగాణ రాష్ట్రాన్ని బందీ చేసుకున్నారని మాట్లాడుతున్న నాయకులంతా నేడు కొనసాగిస్తున్నది ఏమిటంటూ సూటిగా ప్రశ్నించారు.తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన ప్రస్తుత ఎమ్మెల్సీలు విజయశాంతి ,అద్దంకి దయాకర్ తీన్మార్ మల్లన్న (నవీన్ ) లకు కచ్చితంగా మంత్రి పదవులు లభిస్తాయని తెలంగాణ వాదులు సామాజిక ఉద్యమ నేతలు ఎంతగానో ఆశించినప్పటికిని ఆశలన్నీ బంగపాటై తీవ్ర నిరాశ మిగిల్చాయన్నారు.పలు పార్టీలకు జంపింగ్లు కొట్టినోళ్ళకు కాంగ్రెస్ పార్టీలో మంత్రి

- మిగతా 2లో..



## తెలంగాణలో భారీగా పెరిగిన బస్ పాస్ ధరలు..

నేటి నుంచి అమల్లోకి!

సాధారణ ప్రయాణికులతో పాటు విద్యార్థుల బస్ పాస్ ధరలు పెంపు

ఆర్డీనరీ బస్ పాస్ ధర రూ. 1,400కు పెంపు

మెట్రో బస్సు ధరలు

రూ. 300 నుంచి రూ.350 వరకు పెంపు

2






## సిఎం రేవంత్‌ను కలిసిన అడ్లూరి, రామచంద్రనాయక్

**హైదరాబాద్,జూన్9(జై భీమ్ న్యూస్):**

కొత్తగా రాష్ట్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన నేపథ్యంలో జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అడ్లూరి లక్ష్మణ్ మర్యాదపూర్వకంగా కలిసారు. తనకు మంత్రిర్గంలో చోటు కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. సిఎం కూడా అఆయనను అభినందించారు. అడ్లూరి ధర్మపురి నియోజకవర్గం నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్నారు. అలాగే శాసనసభ డిప్యూటీ స్పీకర్ గా నియమితులైన నేపథ్యంలో జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే రామచంద్ర నాయక్ మర్యాదపూర్వకంగా కలిసారు. తనకు ఉన్నత పదవిలో అవాకాం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు.



## దొంగ కేసు పెట్టారు

కొమ్మినేని శ్రీనివాసరావు

సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు ఇంటికి వెళ్లిన పోలీసులు

తుళ్లూరు రావాలని కోరిన వైనం, ఐడీ కార్డులు మాత్రమే చూపించారని వెల్లడి

పోలీసులు స్నేహపూర్వకంగానే ప్రవర్తించారు, మర్యాదగానే ఉన్నారని చెప్పిన కొమ్మినేని

ఇది పూర్తిగా రాజకీయ కక్ష సాధింపు చర్యేనని కొమ్మినేని ఆరోపణ

తాను “అమరావతి మహిళలు” అనే పదాన్ని ఎక్కడా వాడలేదని స్పష్టీకరణ

ప్రభుత్వ పెద్దలకు కోపం వస్తే ఎవరినైనా జైలుకు పంపే పరిస్థితి ఉందని ఆవేదన

2

## బెంగళూరులో టెక్కీ ఘాతుకం

2

- ఓయో రూమ్‌లో ప్రియురాలిపై 17 కత్తిపోట్లు..!
- బెంగుళూరులో టెక్కీ చేతిలో ప్రియురాలు దారుణ హత్య ?
- ఓయో హెూటల్ గదిలో 17 సార్లు కత్తితో పొడిచిన ప్రియుడు యశస్
- ఘటన జరిగిన రెండు రోజుల తర్వాత వెలుగులోకి వచ్చిన హత్యోదంతం
- వ్యక్తిగత సమస్యలే కారణమని పోలీసుల అనుమానం



## నిబంధనల మేరకే కాళేశ్వరం నిర్మాణం

కేబినేట్ ఆమోదంతోనే నిర్మాణానికి ఆమోదం

సిడబ్ల్యూసి, మహారాష్ట్ర అభ్యంతరాలతో మేడిగడ్డకు మార్పు

సమిష్టి నిర్ణయంతోనే మేడిగడ్డ నిర్మాణం

అధికారులు, నిపుణులతో చర్చించాకే కార్యాచరణ

కమిషన్ ముందు హరీష్ రావు వాంజ్ఞూలం

ఆధారాలు కూడా సమర్పించానని మీడియాకు వెల్లడి

7

## ముంబైలో ఘోర విషాదం

పట్టాలు దాటుతుండా ఐదుగురు దుర్మరణం

**ముంబై,జూన్9(జై భీమ్ న్యూస్):**

రైలులో నుంచి జారీ పడి ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదం ముంబయి లోకల్ ట్రైన్ లో చోటు- చేసుకుంది. సోమవారం ముంబయి లోకల్ ట్రైన్‌లో ప్రయాణికులు కిక్కిరిసిపోవడంతో ఈ ఘటన జరిగినట్లు- తెలుస్తోంది. ముంబైలో రద్దీగా ఉన్న లోకల్ రైలు నుండి పడి ఐదుగురు ప్రయాణికులు మరణించారని రైల్వే అధికారులు తెలిపారు. పుష్పక్ ఎక్స్‌ప్రెస్, కసారా లోకల్ ఒకదానికొకటి దాటుతున్న సమయంలో ముంబ్రా-దివా రైల్వే స్టేషన్ల మధ్య ఈ సంఘటన జరిగింది. రద్దీ కారణంగా పలువురు ప్రయాణికులు జారీ పట్టాలపై పడటంతో ఐదుగురు ప్రాణాలు కోల్పోగా మరికొంత మందికి గాయాలయ్యాయి. వెంటనే వారిని చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## ఎమ్మెల్యే భూమా అఖిలప్రియకు అస్వస్థత



తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఈరోజు ఉదయం అస్వస్థతకు గురయ్యారు. డబ్ల్యూ. గోవిందిన్నెలోని మూల పెద్దమ్మ దేవరలో స్పృహ తప్పి పడిపోయారు. దీంతో ఆమెను హుటాహుటిన ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్న ఎమ్మెల్యే అఖిలప్రియ ఆరోగ్యం నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు. వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు సమాచారం.

# కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు

**హైదరాబాద్,జూన్9(జై భీమ్ న్యూస్):**

మంత్రివర్గ విస్తరణ చేసినా వారికి శాఖల కేటాయింపు కోసం మరోమారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పెద్దలను కలువనున్నారు. సొంతంగా శాఖల కేటాయింపు చేసుకునే స్వేచ్ఛ కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రులకు లేదు. అందుకే రాహుల్ బృందాన్ని కలిసి చర్చించాల్సి ఉంది. ఈ క్రమంలో కొత్తగా కేబినెట్‌లోకి తీసుకున్న మంత్రుల శాఖల కేటాయింపుపై ఆయన అధిష్టానంతో చర్చించనున్నట్లు సమాచారం. ఇందుకోసం సిఎం ఢిల్లీ పర్యటన అనివార్యం అయ్యింది. అలాగే పార్టీ కార్యవర్గ విస్తరణపై చర్చించనున్నట్లు తెలియవచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణనపై భారీ బహిరంగ సభలు పెట్టాలని కాంగ్రెస్ నిర్ణయించింది. దీనికి సంబంధించి సభల తేదీలను ఫైనల్ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. దీనికితోడు మంత్రివర్గంలో చోటు కోసం యత్నించి విఫలం అయిన వారి నిరసనలపైనా చర్చించనున్నట్లు సమాచారం. రాష్ట్ర మంత్రివర్గంలో కొత్తగా చోటు దక్కించుకున్న ముగ్గురికి నేడో, రేపో శాఖలు కేటాయించే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఆదివారం పొద్దు పోయాక కొత్త మంత్రులకు శాఖలు కేటాయిస్తారనే ప్రచారం సాగింది. సామాజిక మాధ్యమాల్లో వారికి ఏయే శాఖలు కేటాయిస్తారో కూడా ప్రచారం జరిగింది. అయితే ప్రభుత్వం మాత్రం ఆయా మంత్రులకు శాఖల కేటాయింపుపై సోమవారం లేదా మంగళవారం ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఎవరికీ కేటాయించని శాఖలనే కొత్తవారికి ఇచ్చే చాన్స్ ఉందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. కాగా ఎవరికీ కేటాయించని శాఖలు చాలా ఉన్నాయి. అవన్నీ కూడా సీఎం వద్దే ఉన్నాయి. వాటిలో విద్య, పురపాలక, హోం, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వెల్ఫేర్, కమర్షియల్ ట్యాక్స్, పశుసంవర్థకశాఖ, న్యాయ, కార్మిక, మైన్స్ అండ్ జియాలజీ, క్రీడలు యువజన శాఖతో పాటు- మరికొన్ని శాఖలు సీఎం వద్దనే ఉన్నాయి. కాగా గడ్డం వివేక్‌కు కార్మిక, మైనింగ్, క్రీడల శాఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు ఎస్సీ, ఎస్టీ సంక్షేమం, వాకిటి శ్రీహరికి పశు సంవర్థక, యువజన, న్యాయ లేదా మత్స్య శాఖ కేటాయించే అవకాశం ఉన్నట్లు- కాంగ్రెస్ సీనియర్ నేతల్లో చర్చ జరుగుతోంది. సీఎం రేవంత్ రెడ్డి తొలిదశ మంత్రివర్గ కూర్పు సమయంలో శాఖల కేటాయింపుపై హైకమాండ్ అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. తెలంగాణ మంత్రివర్గ విస్తరణ పూర్తయిన నేపథ్యంలో శాఖల కేటాయింపుపై చర్చ ఊపందుకుంది. దీనిపై అధిష్ఠానంతో చర్చించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీ చేరుకోనున్నారు. మంత్రుల శాఖల పునర్ వ్యవస్థీకరణపై అధిష్ఠానంతో చర్చించనున్నారు. మంత్రుల శాఖల్లో పెద్ద మొత్తంలో మార్పులు, చేర్పులు జరగనున్నట్లు పార్టీలో చర్చ జరుగుతోంది. ఆర్థిక, పౌర సరఫరాలశాఖ మంత్రుల మార్పుపై ఏఐసీసీ అధిష్ఠానంతో సీఎం చర్చించనున్నట్లు- తెలుస్తోంది. మున్సిపల్, విద్యాశాఖ, ఇతర శాఖల కేటాయింపుల పైనా చర్చించే అవకాశముంది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు కీలకమైన హోంశాఖ ఇచ్చే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. శ్రీధర్‌బాబుకు ఐటీతోపాటు ఇతర శాఖలు కేటాయించే అవకాశముంది. ఇదిలావుంటే ఏడాదిన్నర తరవాత విస్తరణతో కొందరు అలకబూనారు. వారిని కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరజాన్ బుజ్జగించారు. రాష్ట్రంలో పది ఉమ్మడి జిల్లాలకు మంత్రివర్గంలో స్థానం లేకుండా పోయిందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి వాపోయారు. ఇప్పటివరకు స్థానం దక్కని ప్రతి జిల్లాకు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన జిల్లాలకే రెండు, మూడు మంత్రి పదవులు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రానికే గుండెకాయలాంటి హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలను విస్మరించొద్దని, రాష్ట్ర జనాభాలో ఈ రెండు జిల్లాల్లోనే 47శాతం ఉన్నారని గుర్తుచేశారు. మంత్రిపదవి విషయంలో అధిష్ఠానం తన మొర వినలేదని ఆవేదన వ్యక్తంచేశారు. మంత్రివర్గ విస్తరణ అనంతరం పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదివారం మల్‌రెడ్డి నివాసానికి వచ్చి మంత్రి పదవి విషయంలో బుజ్జగించారు. మల్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ కార్యకర్తల డిమాండ్ మేరకే తాను మంత్రి పదవి అడుగుతున్నట్టు చెప్పా రు. కార్యకర్తలు లేకుండా తాము పనిచేయలేమని, పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు కాపాడింది తామేనని చెప్పారు. పార్టీ లైన్‌లోనే ఉండి పనిచేస్తానని తెలిపారు. అధిష్ఠానం పొరపాటు చేయవద్దని కోరినట్టు చెప్పారు. పార్టీలో కొత్తగా వచ్చినవారికి పదవులిస్తే ఎన్నో ఏళ్లుగా పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న కార్యకర్తలు బాధపడుతున్నారని తెలిపారు. అధిష్ఠానానికి తన గోడును చెప్పేందుకు అవకాశమివ్వాలని టీపీసీసీ అధ్యక్షుడిని కోరినట్టు తెలిపారు. మంత్రి పదవి విషయంలో రాహుల్‌గాంధీ ఏ నిర్ణయం తీసుకున్నా సమ్మతిస్తామని, పార్టీకి నష్టం జరుగుతున్నదని అధిష్ఠానం దృష్టికి తీసుకొచ్చినా దిద్దుబాటు చర్యలు తీసుకోవటం లేదని వాపోయారు.

# ప్రజా 'పాలన' పదునెక్కనుందా !

పదవులు కేటాయించడం వెనకాల ఢిల్లీ స్థాయి పైరవీలు సాగాయని తెలంగాణ ప్రజలు భావిస్తున్నారన్నారు.రాష్ట్రస్థాయిలో సొంత నిర్ణయాలను తీసుకోలేని సందర్భంలో రాష్ట్రంలో జరుగుతున్న విషయాలపట్ల ఢిల్లీ పెద్దలకు స్పష్టమైన అవగాహన ఎలా ఉంటుందన్నారు.సామాజిక న్యాయం అంటే తెలంగాణ రాష్ట్రంలో మంత్రి పదవిలో క్రియాశీలకమైన శాఖలలో అనగారిణవర్గాలకు చెందిన నాయకులను నియమించినట్లయితే దానిని సామాజిక న్యాయంగా కొలిచే వాళ్ళమన్నారు.తెలంగాణ రాష్ట్ర సీఎం ప్రధానముఖ్య సలహాదారుల్లో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నేత తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నేతలు కొనసాగుతుండగా విద్య, పరిపాలన,హోంశాఖ, సినీ పరిశ్రమ ,భారీ నీటిపారుదల శాఖ లాంటి వివిధ శాఖల్లో కేవలం రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నాయకులు కొనసాగుతుండడం తెలంగాణ ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారన్నారు.స్వయంగా తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి నాయకులకు సూచనలు ఇస్తూ పల్లెటూర్లలో గ్రామాల్లో ప్రజల మధ్యలో ఉండి ప్రజా సంక్షేమ పథకాల అమలుపట్ల ప్రజలకు వివరించండి అని ఆదేశాలు ఇచ్చారంటే నాయకుల తీరు ఏ విధంగా కొనసాగుతుందో అర్థం చేసుకోవాలన్నారు.ఇంత సంపన్నమైన తెలంగాణ రాష్ట్రాన్ని ఓకే ఒక్క నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి ముందుకు నడిపించడం ఎంతటి కష్టతరమో ఇకనైనా అర్థం చేసుకోవాలన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల సమీపిస్తున్న సందర్భంలో ప్రజాసేవలో చూపిస్తున్న చొరవ కన్నా మతవిద్వేషాలు, మతపరమైన గొడవలు కొనసాగుతున్న ప్రతి చోట ప్రభుత్వం అలాంటి వాటిని నియంత్రించలేకపోతుందని తెలంగాణ ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారన్నారు.కేవలం హైదరాబాదులో మాత్రమే పోలీస్ శాఖ చాలా పకడ్బందీగా ఉంటూ ఇతర జిల్లాలలో ఇతర కమిషనరేట్ పరిధిలలో ఆయా జిల్లాల రాజకీయ నాయకులకు ,మంత్రులకు అనుగుణమైన సేవలు కొనసాగుతున్నాయని దానివల్ల ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.అధికారుల తీరు పట్ల ప్రజలు పూర్తి అవిశ్వాసంతో ఉన్నారని ప్రజల కోసం పని చేయవలసిన ప్రభుత్వ అధికారులు చాలా తక్కువ శాతం కనబడుతున్నారన్నారు.వ్యవస్థల నిర్వీర్యాలలో ప్రభుత్వ అధికారుల పాత్ర క్రియాశీలకంగా కొనసాగుతుండగా.రాష్ట్రంలో విచ్చలవిడిగా పెరిగిపోయిన అవినీతి అక్రమాలను కట్టడి చేయడంలో నేటికీ ప్రభుత్వం పూర్తిగా విఫలమవుతుందన్నారు.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో హాట్ టాపిక్ గా కొనసాగుతున్న ఫోన్ టాపింగ్ కేసు కాలేశ్వరం ప్రాజెక్టు విచారణ కేసుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా నిమగ్నమైనట్లుగా ప్రజలు భావిస్తున్నారన్నారు. ప్రతిపక్షాలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ సర్పంచ్ ఎన్నికల్లో గట్టేక్కాలని భావిస్తున్నట్లుగా ప్రస్తుతం కొనసాగుతున్న కేసుల విచారణ తెలుపుతుందన్నారు.ఆంధ్ర ప్రాంతానికి చెందిన మెగా కృష్ణారెడ్డి మై హోమ్ రామేశ్వరరావు తెలంగాణ రాష్ట్రాన్ని 11 సంవత్సరాలుగా దోచుకోగా కాళేశ్వరం ప్రాజెక్టు కాంట్రాక్టు దారుడైన మెగా కృష్ణారెడ్డిపై విచారణ ఎందుకు కొనసాగడం లేదని తెలంగాణ ప్రజలు సూటిగా ప్రశ్నిస్తున్నారన్నారు.పైగా బీఆర్ఎస్ హయంలో ఇరువురు క్లాస్ 1 కాంట్రాక్టు వ్యాపారస్తుల ఆస్తులపై ఈడీలు రైట్స్ కొనసాగించగా నేడు కొనసాగుతున్న విచారణలో వాళ్ళ ఆస్తులు ఎందుకు విచారించబడటంలేవని పలువురు మేధావులు అనుమానాలు వ్యక్తపరుస్తున్నారన్నారు.పైగా తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం కొనసాగుతున్న అభివృద్ధి పనుల్లో కొన్ని కాంట్రాక్టులు అదే వ్యాపారస్తులకు కట్టబెట్టడం వెనకాల ఆంతర్యం ఏమిటని తెలంగాణ ప్రజలు నిలదీస్తున్నారన్నారు.అధికారుల తీరుకు అద్దంపడుతున్న అవినీతిని కట్టడి చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమవుతుందని అన్నారు.ప్రస్తుతం కేటాయించిన మంత్రి పదవులతో ఒక్కసారిగా కాంగ్రెస్లో మళ్లీ విభేదాలు మొదలయ్యాయన్నారు.పలువురు నేతలు మంత్రి పదవులు ఆశించి బంగపడిన నేతలంతా కాంగ్రెస్ ప్రభుత్వంపై తిరుగుబాటు స్వరం లేవనెత్తుతున్నారన్నారు.గతంలో మంత్రి పదవులపై జరిగిన రగడ సీఎం రేవంత్ రెడ్డి వార్నింగ్ తో సర్దుమనిగిన తర్వాత తిరిగి అదే స్థాయిలో మరలా విమర్శలు తలెత్తుతుండడం పార్టీకి తీవ్ర నష్టం జరిగే ఆస్కారం ఉందన్నారు.కక్ష సాధింపు చర్యలో భాగంగా పార్టీని బలోపేతం చేస్తాం అనుకోవడం ఒక రకంగా విశ్లేషించాల్సి వస్తే నాయకుల అసమర్థతే అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఏ ప్రభుత్వ శాఖలో చూసిన సాధారణంగా కావలసిన పనుల పట్ల కఠినమైన నియమాలను ఆంక్షలను విధిస్తూ ప్రజాసేవను,ప్రజాపాలనను తీవ్రంగా దెబ్బతీస్తున్నారన్నారు.ఎక్కువ శాతం అధికారుల మొండి వైఖరి ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకతను పెంచుతుందన్నారు.ప్రజాసేవకు అద్దం పట్టే విధంగా ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాల్సింది పోయి ప్రభుత్వంపై ప్రజల తిరుగుబాటుకు పూర్తి సహకారం అందిస్తున్నట్లుగా ప్రజా పాలన ప్రభుత్వంలోని ప్రభుత్వ శాఖల విధివిధానాలు కొనసాగించబడుతున్నాయన్నారు.పదవుల కోసం పాకులాడే అధికారులు అవినీతి కోసం ఆరాటపడే అధికారులు అక్రమాలను అనవాయితిగా కొనసాగించుకుంటున్న అధికారులు ప్రభుత్వ శాఖలలో హెచ్చుగా కనిపిస్తున్నారన్నారు.2023 శాసనసభ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు కేవలం సీఎం రేవంత్ రెడ్డిని చూసి మాత్రమే ఓట్లు వేశారని నాటి పరిస్థితులకు నేటి రాజకీయాలు ప్రస్తుతం భిన్నంగా కనిపించే ఆస్కారం కలదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి తిరుగులేదని నిరూపించుకున్న మొదటి సంవత్సర పాలన కాస్త రెండో సంవత్సరంలో తగ్గిపోయిందన్నారు.ఆశించిన స్థాయిలో ప్రజల విశ్వాసాన్ని కూడబెట్టుకోలేకపోతుందని ప్రజల్లో బలమైన సంకేతం బలపడుతుందన్నారు.రాష్ట్ర పాలనలో ఎక్కడలేని ఆధిపత్యం కొనసాగుతుందని దానివల్ల సామాజిక న్యాయం పలు విధాలుగా దెబ్బతింటుందన్నారు.ప్రస్తుతం కేటాయించిన మంత్రి పదవులు నాలుగింటికి గాను పూర్తి సామాజిక న్యాయాన్ని పాటించామని ప్రభుత్వం గర్వంగా చెప్పుకుంటున్నప్పటికిని ప్రస్తుతం మంత్రి వివేక్ వెంకటస్వామి స్థానంలో అద్దంకి దయాకర్ కు చోటు దక్కాల్సి ఉండెనన్నారు.వి శ్రీహరి స్థానంలో విజయశాంతి గాని తీన్మార్ మల్లన్నకు గాని మంత్రి పదవులు రావాల్సి ఉండెనని తెలంగాణ ప్రజలు ఆశించారన్నారు.మాదిగలకు మంత్రి పదవి కేటాయించి ప్రభుత్వం నిజాయితీని నిరూపించుకున్నప్పటికిని అధికారిక హోదా కేటాయింపుల్లో ఎలాంటి న్యాయాన్ని పాటిస్తుందో వేచి చూడాలన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం పెరగాలంటే నాయకులు గ్రామస్థాయిలో పల్లెటూరు స్థాయిలో ప్రభుత్వ పాలనను బలపరిచి అభివృద్ధి చేసి నిరూపించి తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలన్నారు.ప్రజా పాలన పదునెక్కాలంటే నాయకులే కాదు అధికారులు కూడా తమ వంతు బాధ్యతగా ప్రజాసేవలో కొనసాగించాలన్నారు.ప్రతి శాఖలో ప్రభుత్వాన్ని పూర్తిగా బదునాం చేసే ఏదో ఒక అధికారి పెద్ద స్థాయిలో కొనసాగుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారిగా ఎమ్మెల్యేలుగా గెలిచిన నాయకులకు మంత్రి పదవి దక్కడం శుభ పరిణామం అన్నారు.ప్రస్తుతం మంత్రి పదవిలో కొనసాగుతున్న నాయకులలో మొన్న ఎన్నిక చేయబడ్డ ముగ్గురు మంత్రులతో పాటు తెలంగాణ శాసనసభ ఉపసభాపతి డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ నూతనంగా ఎన్నిక కాబడిన ఎమ్మెల్యేనే అన్నారు.గడ్డం వివేక్ వెంకటస్వామి తో పాటు పొన్నం ప్రభాకర్ శ్రీహరి లక్ష్మణ్ కుమారులు మొదటిసారిగా శాసనసభ్యులుగా గెలిచి మంత్రివర్గంలో చోటు దక్కించుకున్న రికార్డును నెలకొల్పుకున్నారన్నారు.మంత్రుల సేవలు మందగిళ్ళకుండా ప్రజాసేవకు కట్టుబడి పని చేయగలిగితే ప్రభుత్వ పాలనకు ప్రజాపాలనకు తిరుగులేని ఆదరణ లభిస్తుందన్నారు.కేవలం హైదరాబాదు ప్రాంతానికి పరిమితమై తెలంగాణ రాష్ట్రాన్ని పాలిస్తామంటే రానున్న ఎన్నికల్లో మంత్రులు కూడా ఓటమి చెవి చూడక తప్పదన్నారు. పదనెక్కుతున్న ప్రజాపాలనను ప్రజాసేవలో సృష్టించబడుతున్న అడ్డంకులను అడ్డంగా పెట్టుకుంటారా ప్రతి సమస్య పరిష్కారం మార్గం చూపిస్తూ పదును పెంచుతారా నాయకులకు మంత్రులకు ముఖ్య నేతలకు అధికారులకే వదిలేయాలన్నారు.ప్రస్తుతం కొనసాగించబడుతున్న మంత్రిత్వ శాఖలలో సామాజిక వర్గాలుగా కొనసాగించబడుతున్న శాఖల అభివృద్ధి ప్రజా పాలన పదును పెరుగుటకు ప్రధాన కారణం అవుతుందన్నారు.నాయకులు గ్రామాలలో పర్యటిస్తున్న సందర్భాలలో అభివృద్ధి ఏ స్థాయిలో కొనసాగిందో దాన్నిబట్టి ప్రభుత్వం ప్రభుత్వ పాలన పదును పెరిగిందా తగ్గిందా తెలిపోతుందన్నారు.


# దొంగ కేసు పెట్టారు

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

సీనియర్ జర్నలిస్ట్, సాక్షి టీవీ వ్యాఖ్యాత కొమ్మినేని శ్రీనివాసరావు తన ఇంటికి పోలీసులు వచ్చారని, ఇది పూర్తిగా రాజకీయ కక్ష సాధింపు చర్యలో భాగమేనని తీవ్ర ఆరోపణలు చేశారు. తుళ్లూరు ప్రజలు ఫిర్యాదు చేశారని చెబుతూ, అక్కడికి రావాల్సిందిగా పోలీసులు తనను కోరినట్లు ఆయన తెలిపారు. అయితే, ఈ ప్రక్రియలో ఎలాంటి అధికారిక పత్రాలు, సెర్చ్ వారెంట్ వంటివి చూపించలేదని, కేవలం ఐడీ కార్డులు మాత్రమే చూపించి తీసుకెళ్లే ప్రయత్నం చేశారని కొమ్మినేని వివరించారు. కొమ్మినేని శ్రీనివాసరావు వెల్లడించిన ప్రకారం, పోలీసులు ఆయన నివాసానికి వచ్చి తుళ్లూరు రావాలని కోరారు. "పోలీసులు స్నేహపూర్వకంగానే ప్రవర్తించారు, మర్యాదగానే ఉన్నారు. కానీ, ఎందుకు తీసుకెళ్తున్నారో చెప్పలేదు. సరైన పత్రాలు ఉన్నాయా అని అడిగినప్పుడు వారు స్పష్టమైన సమాధానం ఇవ్వలేదు. మొదట నేను రావడానికి సిద్ధమేనని చెప్పాను. కానీ, మీరు వచ్చిన తర్వాతే నాకు ఈ నిబంధనలన్నీ గుర్తుకువచ్చాయి. వారెంట్ లాంటివి ఏమీ లేకుండా ఎలా వస్తారని అప్పుడు అనిపించింది" అని కొమ్మినేని తెలిపారు. ఈ సంఘటన వెనుక పెద్ద రాజకీయ కుట్ర ఉందని కొమ్మినేని శ్రీనివాసరావు ఆరోపించారు. "సుమారు తొమ్మిదేళ్ల క్రితం ఎన్టీవీలో పనిచేస్తున్నప్పుడు అమరావతి భూ సమీకరణపై, వేల ఎకరాలు ఎందుకని ప్రశ్నించాను. ప్యాకేజీ బాగానే ఉందని కూడా చెప్పాను. అప్పటి నుంచే నాపై కక్ష పెంచుకున్నారు. ఇప్పుడు సాక్షిలో డిబేట్లు నిర్వహిస్తున్నందున, నాలాంటి వారిని నిశ్శబ్దం చేయాలనేది వారి ఉద్దేశం కావచ్చు. రెడ్ బుక్ అంటూ ఏవో ఆరోపణలు చేస్తున్నారు. ఇవన్నీ నాపై కక్ష సాధింపు చర్యల్లో భాగమే" అని ఆయన అన్నారు. తాను ఎన్నడూ "అమరావతి మహిళలు" అనే పదాన్ని ఉపయోగించలేదని, కావాలనే తనపై తప్పుడు కేసు బనాయించి ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "ఈ 70 ఏళ్ల వయసులో ప్రభుత్వం నాపై ఎందుకింత కక్ష కట్టిందో అర్థం కావడం లేదు. ఇది దురదృష్టకరం" అని కొమ్మినేని వ్యాఖ్యానించారు. పోలీసులు కనీస నిబంధనలు కూడా పాటించలేదని కొమ్మినేని అన్నారు. "స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలి, లేదా కనీసం స్థానిక కానిస్టేబుల్ అయినా వెంట ఉండాలి. అలాంటివేమీ జరగలేదు. ఐడీ కార్డులు చూపించి రమ్మంటే ఎలా? ఫిర్యాదు ఎవరు ఇచ్చారని అడిగితే తుళ్లూరు ప్రజలు అంటున్నారు. ప్రజలంటే ఎవరు? టీడీపీ కార్యకర్తలా? స్పష్టంగా చెప్పాలి కదా? ఎవరికి నష్టం జరిగిందో చెప్పాలి" అని ఆయన ప్రశ్నించారు. "నిజానికి ఇలాంటి వ్యాఖ్యలు చేసిన వారిపై, వాటిని లక్షల కాపీల్లో ప్రచురించిన పత్రికలపై, వందల నిమిషాలు ప్రసారం చేసిన టీవీలపై కేసులు పెట్టాలి. ఏమీ అనని నాపై కేసు పెట్టడం అన్యాయం" అని కొమ్మినేని పేర్కొన్నారు. ఈ పరిణామాలతో తన కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారని కొమ్మినేని తెలిపారు. "నా భార్య ఏడుస్తూ ఉంది. మా అబ్బాయి మాదాపూర్ నుంచి హుటాహుటిన వచ్చాడు. ఈ తలనొప్పి ఎందుకని వారు ఆందోళన చెందుతున్నారు. కానీ జీవితంలో ఇలాంటివి ఎదుర్కోవాల్సి వస్తుంది" అని ఆయన అన్నారు. "రాష్ట్రంలో పరిస్థితి ఎలా ఉందంటే, చంద్రబాబు గారికి, లోకేశ్ గారికి కోపం వస్తే ఎవరైనా జైలుకు వెళ్లాల్సిందే. రాజ్యాంగం, చట్టం ఏమీ ఉండవు. అయినప్పటికీ, నేను పూర్తిగా సహకరిస్తానని పోలీసులకు చెప్పాను. వాస్తవాలను ఎదుర్కోవాలి" అని కొమ్మినేని వివరించారు. ఈ మొత్తం వ్యవహారం తనను మానసికంగా ఇబ్బంది పెట్టడానికేనని, దీని వెనుక స్పష్టమైన కుట్ర ఉందని ఆయన పునరుద్ఘాటించారు.

# బెంగళూరులో టెక్కీ ఘాతుకం

**ఓయో రూమ్‌లో ప్రియురాలిపై 17 కత్తిపోట్లు..!**
**బెంగుళూరులో టెక్కీ చేతిలో ప్రియురాలు దారుణ హత్య**
**ఓయో హెూటల్ గదిలో 17 సార్లు కత్తితో పొడిచిన ప్రియుడు యశస్**
**ఘటన జరిగిన రెండు రోజుల తర్వాత వెలుగులోకి వచ్చిన హత్యోదంతం**
**వ్యక్తిగత సమస్యలే కారణమని పోలీసుల అనుమానం**



కర్ణాటక రాజధాని బెంగుళూరు నగర శివార్లలోని ఓ హెూటల్ గదిలో దారుణ ఘటన చోటుచేసుకుంది. ఓ టెక్కీ తన ప్రియురాలిని అత్యంత కిరాతకంగా కత్తితో పొడిచి హత్య చేశాడు. కెంగేరి ప్రాంతంలోని పూర్ణ ప్రజ్ఞ లేఅవుట్‌లో శుక్రవారం రాత్రి ఈ దారుణం జరిగింది. అయితే, రెండు రోజుల తర్వాత ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం... మృతురాలిని ఇద్దరు పిల్లల తల్లి హరిణి(33)గా గుర్తించారు. ఆమె కెంగేరిలోనే నివాసముంటున్న తన ప్రియుడు, టెక్కీ అయిన యశస్ (25)తో కలిసి హత్య జరగడానికి రెండు రోజుల ముందు ఓయో హెూటల్‌లో రూమ్ తీసుకున్నారు. శుక్రవారం రాత్రి వీరిద్దరి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఆగ్రహంతో ఊగిపోయిన యశస్, హరిణిపై కత్తితో దాడి చేశాడు. ఏకంగా 17 సార్లు పొడిచినట్లు పోలీసులు తెలిపారు. ఈ దాడిలో హరిణి అక్కడికక్కడే మృతి చెందింది. వ్యక్తిగత కారణాలు, వారి మధ్య ఉన్న సంబంధంలోని సమస్యలే ఈ హత్యకు దారి తీసి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. అయితే, ఈ విషయాలపై పూర్తి వివరాలు అధికారికంగా ధృవీకరించాల్సి ఉంది. కాగా, ఘటన జరిగిన రెండు రోజుల వరకు హత్య విషయం బయటకు రాకపోవడం గమనార్హం. దీంతో హెూటల్ భద్రతాపరమైన లోపాలు, హత్యకు దారితీసిన పరిస్థితులపై పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ దారుణ ఘటనపై సుబ్రమణ్యపుర పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసిన పోలీసులు, దర్యాప్తు ముమ్మరం చేశారు. సాక్ష్యాధారాలను సేకరిస్తున్నామని, అసలు ఏం జరిగిందనే దానిపై పూర్తి వివరాలు రాబట్టేందుకు ప్రయత్నిస్తున్నామని అధికారులు తెలిపారు.

# తెలంగాణలో భారీగా పెరిగిన బస్ పాస్ ధరలు.. నేటి నుంచి అమల్లోకి!

**సాధారణ ప్రయాణికులతో పాటు విద్యార్థుల బస్ పాస్ ధరలు పెంపు**
**ఆర్డీనరీ బస్ పాస్ ధర రూ. 1,400కు పెంపు**
**మెట్రో బస్సు ధరలు రూ. 300 నుంచి రూ.350 వరకు పెంపు**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఆర్టీసీ) ప్రయాణికులకు షాక్ ఇచ్చింది. వివిధ రకాల బస్‌పాస్‌ల ధరలను గణనీయంగా పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఈ పెంచిన ఛార్జీలు సోమవారం (జూన్ 9) నుంచే అమల్లోకి వచ్చాయి. సాధారణ ప్రయాణికులతో పాటు విద్యార్థులు వినియోగించే పాస్‌ల ధరలు కూడా పెరిగాయి. సగటున 20 శాతానికి పైగా ఈ పెంపుదల ఉంది. సాధారణ ప్రయాణికులు ఎక్కువగా వాడే ఆర్డినరీ బస్‌పాస్ ధర ఇప్పటి వరకు రూ. 1,150 ఉండగా, దీన్ని రూ. 1,400 కు పెంచారు. మెట్రో ఎక్స్‌ప్రెస్ పాస్ ధర రూ. 1,300 నుంచి రూ.1,600 కు పెంచారు. మెట్రో డీలక్స్ పాస్ ధర రూ. 1,450 నుంచి రూ. 1,800కు పెరిగింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వినియోగించే ఇతర పాస్‌లు, గ్రీన్ మెట్రో ఏసీ బస్‌పాస్ ధరలను కూడా టీజీఆర్టీసీ సవరించింది. ఈ ఆకస్మిక పెంపుదల నెలవారీ పాస్‌లపై ఆధారపడే వేలాది మంది ప్రయాణికులపై అదనపు భారం మోపనుంది. ముఖ్యంగా ఉద్యోగులు, విద్యార్థులపై ప్రభావం పడనుంది. ఇటీవల హైదరాబాద్ మెట్రో టిక్కెట్ ధరలను కూడా పెంచారు. ఏడేళ్ల తర్వాత తొలిసారి ధరల పెంపును ఎల్ అండ్ టీ మెట్రో రైల్ లిమిటెడ్ మే 17న అమల్లోకి తెచ్చింది. మొదట 20 శాతం టిక్కెట్ ధరలను పెంచిన ఎల్ అండ్ టీ, ఆ తర్వాత 10 శాతం తగ్గించింది.

# మహిళలను కించపరిచిన వారికి శిక్ష పడాల్సిందే

**మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ**

**అమరావతి,జూన్9(జై భీమ్ న్యూస్):**

అమరావతి మహిళలను కించపరిచిన వారికి శిక్ష పడాల్సిందే అని ఏపీ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ అన్నారు. సాక్షి మీడియాలో రాజధాని మహిళలపై చేసిన వ్యాఖ్యలను ఎవరూ సమర్థించరని పేర్కొన్నారు. అమరావతికి కులం, మతం ఆపాదించడం సరికాదన్నారు. ఇక్కడి ఆడవాళ్లు ఏం తప్పు చేశారని ప్రశ్నించారు. రాజధాని కోసం భూములు ఇవ్వడమే వాళ్లు చేసిన తప్పా?అని నిలదీశారు. వాక్ స్వాతంత్య్రం పేరుతో మహిళలను నోటికొచ్చినట్లు- మాట్లాడితే ఊరుకునేది లేదు. అమరావతి రైతులు సాక్షి మీడియాను ఏమైనా అన్నారా? వాళ్లు మళ్లీ రోడ్డెక్కే పరిస్థితిని సాక్షి మీడియా కల్పించింది. అమరావతి గురించి తప్పుగా మాట్లాడటం కొమ్మినేనికి కొత్తేం కాదు. గతంలోనూ అనేకసార్లు ఇలాగే చేశారు. మహిళలను కించపరిచిన కొమ్మినేని శ్రీనివాసరావులో పశ్చాత్తాపం లేదు. ఇంతవరకు మహిళలకు క్షమాపణ కూడా చెప్పలేదని రాయపాటి శైలజ అన్నారు.



## సంపాదకీయం

# స్కూళ్లు తెరిచే వేళ... నిర్లక్ష్యం వీడాలి!

మరో రెండు రోజుల్లో పాఠశాలలు తెరవబోతున్నారు. ఎక్కడి సమస్యలు అక్కడే అన్నట్లుగా పరిస్థితి ఉంది. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు మాత్రం ఎప్పటి లాగేనే ఇప్పటికే ఫిజులు వసేలు చేసేసుకున్నాయి. లక్షల్లో ఫీజలలో విద్యా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాయి. తల్లిదండ్రులు ఆందోలనలు గాలిలో కలిసి పోయాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పాలకుల ప్రైవేట్ ఫీజుల దోపిడీని కట్టడి చేయడంలో పూర్తిగా విఫలం అయ్యాయి. విద్యారంగంలో విప్లవం అంటూ ప్రకటనలు గుప్పిస్తున్నా.. ఆచరణలో మార్పులు మాత్రం కానరావడం లేదు. ఎందుకనో పాలకులు ఎవరు అధికారంలో ఉన్నా విద్యారంగంపై నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఫీజుల దోపిడీపై గళమెత్తుతున్నా పట్టించుకోవడం లేదు. ఫీజుల నియంత్రణపై కఠిన చర్యలు తీసుకోవడం లేదు. కార్పోరేట్ స్కూళ్ల పేరుతో చేస్తున్న దోపిడీ అంతాఇంతా కాదు. బిఆర్ఎస్ హయాంలో తెలంగాణలో కెజి టూ పిజి విద్యకు ప్రణాళిక ప్రకటించినా ఎందుకనో అది పట్టాలకెక్కలేదు. ఎపిలో జగనన్న విద్యా కానుక తప్ప స్కూళ్ల బలోపేతం జరగలేదు. ప్రభుత్వాలు మారి రేవంత్ రెడ్డి, చంద్రబాబులు అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా ఎక్కడి గొంగళి అక్కడే అన్నచందంగా ఉంది. ఎపిలో టెన్త్ మూల్యాంకనంలో అనేక అవకతవకలు బయటపడ్డాయి. దీనిని బయటకు పెద్దగా పొక్కకుండా మేనేజ్ చేశారు. ఇలా విద్ఆయరంగంలో అవతకవలు మొదలు, ఫీజుల మోత, సౌకర్యాల విషయంలో ప్రభుత్వాలు పెద్దగా దృష్టి సారించడం లేదు. ఇకపోతే పరీక్షల్లో ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీల్లో చదివిన వారు మత్రమే టాపర్స్‌గా నిలుస్తున్నారు. ఇలా ఎందుకు జరుగుతుందో గమనించాలి. దీనివెనక ఏదైనా గూడుపుఠాణి ఉందా అన్నది బయటపెట్టాలి. కార్పోరేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీపై హైదరాబాద్‌లో ఏటా తల్లిదండ్రులు ఆందోళన చేసిన ఫలితం కానరాలేదు. ఏటా ఇది జరుగుతూనే ఉంది. అయినా ఫీజుల దోపిడీ పెరగుతోందే తప్ప ఆగడం లేదు. లెక్కాపత్రం లేకుండా వసూలు చేస్తున్న మొత్తాలతో మధ్యతరగతి ప్రజలు కుదేలవు తున్నారు. నిజానికి తెలంగాణలో కులమతాలకు అతీతంగా విద్యను అందిస్తానని ఆనటి సిఎం కెసిఆర్ పలుమార్లు ప్రకటించారు. సామాన్యుడి నుంచి, రాజకీయనాయకుల, అధికారుల పిల్లలంతా ఒకే విద్యా విధానంలో చదవాలన్న ఆకాంక్షను ప్రకటించారు. కులరహిత హాస్టళ్లు ఉండకూడదని కూడా చెప్పారు. ఇలా కబుర్లు చెప్పి,ప్రజలను నమమించి బురిడీ కొట్టించారు. నిజానికి కామన్ ఎడ్యుకేషన్ అన్నది సమాజాంలో అంతరాలను తొలగిస్తుంది. అది ఎల్‌కెజి నుంచే పిల్లల్లో భేదభావాలు లేకుండా చేస్తుంది. ఇప్పుడున్న స్కూళ్లను చూస్తుంటే ఆర్థికస్థాయిని బట్టి నడుపుతున్నారు. స్కూళ్లను ఇంటిగ్రేడ్ చేస్తామని, కులరహిత హాస్టళ్లు తొలగిస్తామని చెప్పినా..కార్యరూపం దాల్చడం లేదు. కొత్తగా గురుకులాలు, ఉర్దూమీడియం స్కూళ్లు ప్రారంభించడం, కులాలా వారీగా అనేక హాస్టళ్లను కొత్తగా చేప్టటడం వల్ల విద్యారంతంలో సంస్కరణలు అటకెక్కించారనే భావించాలి. ఎపిలో సర్కార్ స్కూళ్లను బాగుచేస్ఆమని, విద్యాదీవెనతతో కిట్లు ఇస్తున్నామని చెప్పారు. ఇకపోతే హైదరాబాద్, తదితర పట్టణాల్లో కార్పోరేట్ స్కూల్ కల్చర్ వచ్చాక క్రీడలను పూర్తిగా విస్మరించారు. కేవలం ఇరుకుగదుల్లో పిల్లలను బందీలను చేశారు. పుస్తకాలను బట్టీ పట్టించడం తప్ప మరోటి వారికి తెలియకుండా చేస్తున్నారు. క్రీడా పోటీలలో పాల్గొన్న విద్యార్థులు ఏక కాలంలో చదువులపై, ఆటలపై దృష్టి సారించలేరు. అటువంటి విద్యార్థులకు ఉన్నత చదువులలో రిజర్వేషన్ సౌకర్యం ఉండాలి. ఉద్యోగాలలో రిజర్వేషన్ల వల్ల క్రీడాకారులకు భవిష్యత్ ఉపాధికి హామీ ఉంటే క్రీడల్లో తమ పిల్లల్ని ప్రోత్సహించే తల్లిదండ్రుల సంఖ్య క్రమంగా పెరగడానికి అవకాశాలు ఉంటాయి. క్రీడలకు సరైన ప్రోత్సహకాలులేక ఎంతోమంది భావిక్రీడాకారులు మట్టిలో మాణిక్యాల వలే మిగిలిపోయారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులు కూడా దినసరి కూలీలాగా చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుంటూ కాలం వెళ్ళదీస్తున్న ఘటనలు చూస్తూనే ఉన్నాం. అందుకే అన్ని రంగాల్లో విద్యార్థులు విజయాలు సాధించేలా మన విద్యారంగాన్ని తీర్చిదిద్దుకోవాలి. విద్యారంగానికి ప్రభుత్వం కూడా అధిక బడ్జెట్ కేటాయింపులు చేసి వివిధ రంగాల్లో రాణించేలా ప్రోత్సహించాలి. పేదపిల్లలకు కార్పోరేట్ విద్యాసంస్థలను తలదన్నే విధంగా చదువు, సౌలభ్యాలు, మౌలిక వసతులు కల్పించాలి. దాని వల్లనే కార్పోరేట్ విద్యాసంస్థల పెత్తనాన్ని అడ్డుకోవచ్చు. అందుకు అనుగుణంగా పాఠ్యాంశాలను, కరికులమ్‌ను మార్చాలి. పాఠశాల స్థాయి నుంచి నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడం ద్వారా భవిష్యత్తులో సామాజిక మార్పునకు దోహద పడుతుందని రుజువు చేయాలి. అలాగే తమ ప్రతిభ ద్వారా దేశానికి, రాష్ట్రాలకి కీర్తి ప్రతిష్టలు తెచ్చి పెట్టే క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించడం ఆయా రాష్ట్రాల ప్రభుత్వాల బాధ్యత. ర్యాంక్‌లు, మార్కులకోసం పోటీపడే ప్రస్తుత కాలంలో ఆటలు ఆడితే పిల్లలు పాడవుతారని, చదువుల్లో వెనకబడతారనే గలిగేలా చేయాలి. గ్రామస్థాయిలో సరైన సదుపాయాలు లేకపోవడం, క్రీడలను ప్రోత్సహించేలా పరికాలు, క్రీడా సామాగ్రి లేకపోవడం, ఆడుకోవడానికి మైదానాలు లేకపోవడం వంటి కారణాల కారణంగా క్రీడారంగం వెనకబడింది. విద్యాసంస్థలు సైతం వీటిని ప్రోత్సహిం చడం లేదు. అన్ని ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వరంగ సంస్థలు, ఎయిడెడ్ సంస్థల్లో క్రీడాంశాలలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు రిజర్వేషన్ సౌకర్యం వర్తించే విధంగా చూడాలి. ఈ క్రమంలో పాఠశాలలను బలోపేతం చేసి, ప్రైవేట్ ఫీజుల దోపిడీని అరికట్టేలా కఠినచర్యలు తీసుకోవాలి. అప్పుడే ప్రైవేట్ పెత్తనం పోగలదు. విద్యారంగం పురోగతికి ఇదే తక్షణ అవసరమని ప్రభుత్వాలు గుర్తించాలి.

## సిఎం పదవిని తాకట్టు పెట్టిన రేవంత్

**బిజెపి ఎంపి లక్ష్మణ్ విమర్శలు**

**హైదరాబాద్,జూన్9(జై భీమ్ న్యూస్):**


లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మాటలు నమ్మి రాష్ట్ర ప్రజలు మోసపోయారని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. 11 ఏళ్ల నరేంద్ర మోడీ పాలన, రేవంత్ రెడ్డి 18 నెలల పాలన బేరీజు వేస్తే.. తెలంగాణ సీఎం పాలన ఏందో తెలుస్తుందన్నారు. రేవంత్ తన సీటును కాపాడుకునే ప్రయత్నం చేసుకుంటున్నారని, ముఖ్యమంత్రి పదవిని రాహుల్ గాంధీ దగ్గర తాకట్టు పెట్టారని విమర్శించారు. బీజేపీ భరోసా కార్యక్రమంకి వందల మంది సమస్యలు పట్టుకొని వస్తున్నారని, లంచం ఇస్తే కానీ పనులు జరుగుతలేవని చెబుతున్నారని లక్ష్మణ్ మండిపడ్డారు. సోమవారం నాంపల్లి బీజేపీ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఎంపీ లక్ష్మణ్ మాట్లాడారు. 'ప్రధాని నరేంద్ర మోడీ భారత దేశాన్ని అగ్ర రాజ్యాల సరసన చేర్చారు. భారత్ ఆర్థిక వ్యవస్థను ప్రపంచంలో 4వ స్థానానికి తెచ్చారు. రాహుల్ గాంధీ , రేవంత్ రెడ్డి మాటలు నమ్మి తెలంగాణ ప్రజలు మోసపోయారు. 11 ఏళ్ల మోడీ పాలన, రేవంత్ 18 నెలల పాలన బేరీజు వేస్తే.. రేవంత్ పాలన ఏందో తెలుస్తుంది. రాహుల్ గాంధీని కలవడానికి 45 సార్లు ఢిల్లీకి రేవంత్ వెళ్ళారు. రేవంత్ తన సీటును కాపాడుకునే ప్రయత్నం చేసుకుంటు-న్నారు. ముఖ్యమంత్రి పదవిని రాహుల్ దగ్గర తాకట్టు- పెట్టారు. తెలంగాణ నుండి డిల్లీకి మూటలు మోస్తున్నారు. రాహుల్ రాయబారివా లేదా తెలంగాణకు జవాబుదారివా రేవంత్. బీజేపీ భరోసా కార్యక్రమంకి వందల మంది సమస్యలు పట్టుకొని వస్తున్నారు, లంచం ఇస్తే కానీ పనులు జరుగుతలేవని చెబుతున్నారు. ఈ రోజు కలెక్టర్లు, అధికారులు, మంత్రి పొన్నం ప్రభాకర్‌తో మాట్లాడాను.

# ప్రైవేట్ స్కూళ్లలో ప్రతిదీ వ్యాపారమే

**అధికా ధరలకు పుస్తకాలు, డ్రెస్సులు**
**ఆందోళనలు వస్తున్నా పట్టించుకోని అధికారులు**

**విజయవాడ,జూన్9(జై భీమ్ న్యూస్):**

ప్రైవేట్ స్కూళ్లతో పాటు కార్పోరేట్ స్కూళ్లలో ప్రతిదీ వ్యాపారంగానే మారింది. ఫీజుల భారమే అనుకుంటే పుస్తకాలు, డ్రెస్సులు, పెన్నులు, పెన్సిళ్లు అన్నీకూడా వ్యాపర వస్తువులుగా మారాయి. భుత్వ నిబంధనల ప్రకారం గుర్తింపు పొందిన పాఠశాలల్లో ప్రభుత్వ పాఠ్యపుస్తకాల్లోని పాఠ్యాంశాలను మాత్రమే బోధించాలి. దీనికి సంబంధించి వారి విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఎంఇఒ కార్యాలయం ద్వారా పాఠ్యపుస్తకాలు తెప్పించుకోవాలి. ఆ రేట్లకే విద్యార్థులకు పుస్తకాలను ఇవ్వాలి. నోటు- పుస్తకాలు విద్యార్థుల అవసరాన్ని బట్టి తల్లిదండ్రులు సమకూర్చుకోవాల్సి ఉంటు-ంది. అయితే పాఠ్య పుస్తకాలు, నోటు- పుస్తకాలు విక్రయాల్లో ప్రయివేటు- పాఠశాలల యాజమాన్యాల ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అడ్డగోలుగా డబ్బులు వసూలు చేసి వ్యాపారం చేస్తున్నాయి. పుస్తకాల కొనుగోలు ధరల కంటే రెట్టింపు వసూలు చేస్తున్నా విద్యాశాఖ అధికారులు మాత్రం నోరు మెదపడం లేదు. ప్రభుత్వ ధరల ప్రకారం ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు పాఠ్య పుస్తకాల ధరలు రూ.280 నుంచి 700 వరకు ఉన్నాయి. వీటికి తోడు అదనంగా నోటు పుస్తకాలు కొనుగోలు చేయాల్సి ఉంది. పెద్ద తరగతులకు నోటు పుస్తకాల ఖర్చు కాస్త ఎక్కువగా ఉంటుందనుకున్నా గరిష్టంగా రూ.1500 మించి ఉండదు. అన్నీ కలిపి పదో తరగతికి కూడా రూ.2 వేలతో పుస్తకాల ఖర్చు సరిపోవాల్సి ఉంది. అయితే ప్రయివేటు- పాఠశాలలు ఇష్టానుసారంగా పుస్తకాల ధరల మోత మోగిస్తున్నాయి. ఎల్‌కెజి, యుకెజి తరగతులకే రూ.3 వేలకు పైగా వసూలు చేస్తున్నాయి. పెద్ద తరగతులకు రూ.5 వేల నుంచి రూ.12 వేల వరకు వసూలు చేస్తున్నాయి. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు ఆ వైపు కన్నెత్తి చూడడం లేదు. ఇక హైదరాబాద్, విజయవాడ, విశ్వాఖ పట్టణాల్లో కేంబ్రిడ్స్ తరహా స్కూళ్లలో పుస్తకాలకే ఒక్కో విద్యార్థిపై సంవత్సరానికి కనీస్ 25 వేలు ఖర్చు పెట్టాల్సిం వస్తోంది. తమ పిల్లల భవిష్యత్తు బాగుండాలన్న విద్యార్థుల తల్లిదండ్రుల ఒకే ఒక్క ఆశ కార్పొరేట్, ప్రయివేటు పాఠశాలలకు ఆదాయం తెచ్చి పెడుతోంది. తల్లిదండ్రుల నుంచి పాఠశాలల యాజమాన్యాలు వేలకు వేలు ఫీజుల భారం మోపుతున్నాయి. అడ్మిషన్ ఫీజు, బిల్డింగ్ ఫీజు, కంప్యూటర్ ల్యాబ్, ట్యూషన్, స్పోర్ట్స్, స్పెషల్ డేస్, కమ్యూనికేషన్ ప్రోగ్రాం ఫీజులంటూ ఇప్పటికే వేలాది రూపాయలు వసూలు చేస్తున్న యాజమాన్యాలు మళ్లీ పుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫారం, షూ, టీ-షర్ట్ అంటూ అందినకాడికి దోచుకుంటున్నాయి. నిబంధలకు విరుద్ధంగా యూనిఫాం, టై, బెల్టు, బ్యాడ్జీ, షూ ఇలా అన్నీ తమ దగ్గరే కొనుగోలు చేసి తీరాల్సిందేనంటూ ప్రయివేటు-, కార్పొరేట్ విద్యాసంస్థలు ముక్కుపిండి వసూలు చేస్తున్నాయి. స్కూళ్లలో మౌలిక వసతుల లేమి, విద్యార్థులకు సరిపడా ఆటస్థలాలు లేవు. తరగతి గదుల కొరత ఉంది. అయినప్పటికీ, అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడడం లేదు. అరకొర వసతులతో పాఠశాలలు నిర్వహిస్తున్నా, ఫీజుల వసూళ్లలో మాత్రం పోటీపడి మరి వసూలు చేస్తున్నారు. ఇది చాలదన్నట్లు- పుస్తకాల దోపిడీ అదనంగా ఉంటోంది. తమ పిల్లల్ని ఎక్కడ వేధిస్తారోననే భయంతో తల్లిదండ్రులూ ప్రశ్నించడం మానేశారు. కార్పొరేట్ విద్యాసంస్థల్లో పుస్తకాలు, ఇతర సామగ్రి విక్రయాలపై విద్యార్థి సంఘాలు ఏటా ఆందోళనలు చేస్తూనే ఉన్నాయి. అయితే దోపిడీని అరికట్టే చర్యలు మాత్రం జిల్లాలో ఎక్కడా కానరావడం లేదు. అధికారుల తీరు కూడా ఇందుకు కారణంగా చూడాలి. కఠిన నిబంధలు ఉంటే తప్ప వీటిని కట్టడి చేయలేమని విద్యార్థి సంఘాలు వాపోతున్నాయి.




## కేసీఆర్ పాలనలో సంక్షేమానికి పెద్దపీట

**అభివృద్ధి, సంక్షేమం జోడుగుర్రాల్లా పరుగులు**
**ఇప్పుడు అంతా తారుమారు: వేముల**

**నిజామాబాద్,జూన్9(జై భీమ్ న్యూస్):**

బిఆర్ఎస్ పాలన సంక్షేమానికి స్వర్ణయుగం అని మాజీమంత్రివేము ప్రశాంతరెడ్డి అన్నారు. అభివృద్ధి, సంక్షేమం జోడుగుర్రాల్లా పరుగులు తీసాయని అన్నారు. తెలంగాణ పథకాలు దేశవ్యాప్తంగా అమలయి ఉంటే ఇవాళ దేశం దశ మారేదన్నారు. కాంగ్రెస్ పాలనలో ఇప్పుడు అన్నీ పోయాయని, మళ్లీ పాతరోజులు వచ్చాయని మండిపడ్డారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి సురక్షిత మంచి నీళ్లు వచ్చేలా చేశామని, దానిని కూడా సక్రమంగా ముందుకు తీసుకుని వెల్లడంలో కాంగ్రెస్ సర్కార్ విఫలం అయ్యిందని అన్నారు.కేసీఆర్ పాలనలో వృద్ధులు, వికలాంగులకు ఆత్మగౌరవం పెంచారని తెలిపారు. గాంధీ భవన్‌లో కూర్చుంటే కాంగ్రెస్ వాళ్లకు అర్థంకాదని, ఊర్లోకి వచ్చి అవ్వ, తాతలను అడిగితే తెలుస్తుందన్నారు. బీడీ కార్మికులకు ఏ రాష్ట్రంలోనైనా పెన్షన్ ఇచ్చారా అని ప్రశ్నించారు. కేసీఆర్ సంపద పెంచి పేదలకు పంచారని చెప్పారు. పెద్ద కొడుకులా వృద్ధులకు పెన్షన్లు అందించారని చెప్పారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో పేదింట్లో వెలుగులు నిండాయన్నారు. అన్ని కులాలకు సంక్షేమ భవనాలు నిర్మించారని చెప్పారు. రెసిడెన్షియల్ స్కూళ్లలో చదివిన విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదుగుతున్నారని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో సీట్ల కోసం పోటీ ఏర్పడిందన్నారు. కెసిఆర్ తొమ్మిదేండ్లలో 21 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేశారని తెలిపారు. వైద్య కళాశాలలు తెచ్చామని బీజేపీ నాయకులు అబద్దాలు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ పార్టీ నాయకుల తీరు సొమ్ము ఒకడిది.. సోకు మరొకడిది అన్నట్లు ఉందని విమర్శించారు. బండి సంజయ్ కరీంనగర్‌కు మెడికల్ కాలేజీ తెచ్చాడా అని ప్రశ్నించారు. అబద్దాల బీజేపీ నాయకులు బేషరతుగా క్షమాపణలు చేప్పాలని డిమాండ్ చేశారు. చిత్తశుద్ధి ఉంటే విభజన హామీలను అమలు చేయాలన్నారు. బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ పెట్టాలని వెల్లడించారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులవి నరం లేని నాలుకలని విమర్శించారు.

## రఘువంశీ తలపై గాయాలు..కడుపులో కత్తిపోట్లు

**భార్యనే చంపించిందంటే నమ్మలేక పోయా**
**రఘువంశీ హత్యపై మేఘాలయ డిప్యూటి సిఎం దిగ్భ్రాంతి**

**షిల్లాంగ్,జూన్9(జై భీమ్ న్యూస్):**

హనీమూన్‌కు వచ్చిన జంట అదృశ్యం కేసులో భర్తను నవ వధువే హత్య చేయించిందన్న వార్త తనను షాకింగ్‌కు గురిచేసిందని మేఘాలయ డిప్యూటీ సీఎం ప్రిస్టోన్ త్యాన్‌సాంగ్ అన్నారు. పర్యాటకులకు తమ రాష్ట్రం సురక్షితమైన ప్రాంతమని చెప్పారు. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌కు చెందిన రాజా రఘువంశీ, తన భార్య సోనమ్‌తో కలిసి హనీమూన్ కోసం మేఘాలయ వెళ్లి అదృశ్యమైన ఘటన తీవ్ర కలకలం రేపిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో భర్త మృతదేహం జూన్ 4న బయటపడగా.. భార్య కోసం ముమ్మరంగా గాలిస్తున్న వేళ ఆమె యూపీ పోలీసుల ఎదుట లొంగిపోవడంతో అసలు విషయం బయటపడింది. సోనమ్ తన ప్రియుడు రాజ్ కుష్వాహాతో కలిసి సుపారీ గ్యాంగ్‌తో భర్తను చంపించినట్లు- ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. దీంతో పోలీసులు సోనమ్ ప్రియుడితో పాటు- మరో ముగ్గురిని అరెస్టు చేశారు. ఈ ఘటనపై మేఘాలయ డిప్యూటీ- సీఎం స్పందించారు. 'ఈ ఘటన గురించి తెలిసి దిగ్భ్రాంతికి గురయ్యాను. ఇది నాకు నమ్మశక్యం కాలేదు. తొలుత నాకు సమాచారం రాగానే.. ఇది నిజమని అనుకోలేదు. రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రజల తరపున ప్రతిఒక్కరికీ విజ్ఞప్తి చేస్తున్నా. పర్యాటకులకు మేఘాలయ సురక్షితమైన ప్రదేశం. దయచేసి రండి. సురక్షిత ప్రదేశం కాదంటూ కొందరు వ్యతిరేక ప్రచారం చేశారు. కానీ, నన్ను నమ్మండి. పర్యాటకులకు ఇది సురక్షితమైన రాష్ట్రం అన్నారు. అసలు ఈ కేసులో అసలేం ఏం జరిగిందో కచ్చితంగా తెలుసుకొనేందుకు దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు చెప్పారు. హనీమూన్‌కు వచ్చిన నవదంపతుల అదృశ్యం కేసులో మిస్టరీని ఛేదించేందుకు పోలీసులు నిద్రల్లేని రాత్రులు గడిపారని డిప్యూటీ- సీఎం అన్నారు. ఈ దారుణ ఘటనలో ప్రమేయం ఉన్న వారిని గుర్తించి అరెస్టు చేయగలిగామని తెలిపారు. మరోవైపు, రాజా రఘువంశీ శరీరంపై అనేక గాయాలు ఉన్నట్లు- పోస్టుమార్టం నివేదికలో వెల్లడైంది. ముఖ్యంగా తలపై రెండు చోట్ల తీవ్ర గాయాలను గుర్తించినట్లు- నివేదికలో వైద్యులు పేర్కొన్నారు.

## మేఘాలయ హనీమూన్ కేసులో ట్విస్ట్

**భర్త రఘువంశీ హత్యకు భార్యనే కుట్ర**
**భార్య సోనమ్‌ను యూపిలో అరెస్ట్ చేసిన పోలీసులు**





**న్యూఢిల్లీ,జూన్9(జై భీమ్ న్యూస్):**

భార్యతో కలిసి హనీమూన్ కు వచ్చిన ఇండోర్ వ్యక్తి మేఘాలయలో దారుణ హత్యకు గురైన ఘటనలో షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి. భార్యనే భర్త హత్యకు కుట్ర పన్నారనే ఆరోపణలపై ఆమెను పోలీసులు అరెస్టు చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని గాజీపూర్‌లో అతని భార్యను అరెస్టు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి మరో ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేశారు. మేఘాలయ డీజీపీ ఇదాషిషా నోంగ్‌రాంగ్ మాట్లాడుతూ.. 28 ఏళ్ల రాజా రఘువంశీ హత్యకు భార్య సోనమ్ హనీమూన్ సమయంలో హంతకులను నియమించుకుని కుట్ర పన్నారని తెలిపారు. ఇటీ-వల వివాహం చేసుకున్న ఈ జంట మే నెలలో మేఘాలయకు చేరుకుని అక్కడి అందమైన ప్రదేశాలను సందర్శించారు. వారు చివరిసారిగా మే 23న సోహ్రా ప్రాంతంలో కనిపించారు. తర్వాత వారు కనిపించ కుండా పోయినట్లు- వచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.ఈ క్రమంలో జూన్ 2న చిరపుంజి సమీపంలోని సోహ్రారిమ్ వద్ద ఉన్న లోయలో రాజా రఘువంశీ మృతదేహం కనుగొన్నారు. ఆ జంట అదృశ్యమైన రోజున మరో ముగ్గురు వ్యక్తులతో కనిపించారని స్థానిక టూరిస్ట్ గైడ్ పోలీసులకు చెప్పాడు. తర్వాత 17 రోజులుగా కనిపించకుండా పోయిన సోనమ్ ను ఉత్తరప్రదేశ్‌లోని ఘాజీపూర్‌లోని రోడ్డు పక్కన ఉన్న ఓ తినుబండారంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రజా హత్య కేసులో ఏం జరిగిందనే కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు. మేఘాలయలో ఇండోర్ జంట అదృశ్యం కేసులో భార్యను ఉత్తర్‌ప్రదేశ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దాంతో ఈ కేసు కీలకమలుపు తిరిగింది. కాంట్రాక్ట్ కిల్లర్లకు సుపారీ ఇచ్చి భర్త రాజా రఘువంశీని సోనమ్ చంపించినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. అయితే తన కుమార్తె అమాయకురాలిని ఆమె తండ్రి దేవీసింగ్ పేర్కొన్నారు. నా కుమార్తెకు ఏ పాపం తెలియదు. నా బిడ్డపై నాకు పూర్తి నమ్మకం ఉంది. ఆమె అలా చేసి ఉండదు. ఇరుకుటుంబాల సమ్మతితోనే వారి పెళ్లి జరిగింది. గాజీపుర్‌లోని రోడ్డుపక్కన ఒక హోటల్ వద్దకు ఆమె చేరుకుంది. అప్పుడు ఏడుస్తూనే ఉంది. అక్కడినుంచి ఫోన్ చేసి, తన లొకేషన్ చెప్పింది. పోలీసులు అక్కడికి వెళ్లి ఆమెను అదుపులోకి తీసుకున్నారు. ఇంతవరకు నేను నా కుమార్తెతో మాట్లాడలేదు. ఆమె అలా ఎందుకు చేస్తుంది. మేఘాలయ పోలీసులు అబద్ధం చెప్తున్నారు. నా కుమార్తె తనంతటతానుగానే గాజీపుర్‌కు వచ్చింది. ఆమెను మేఘాలయలో అరెస్టు చేయలేదు. ఈ కేసులో సీబీఐ దర్యాప్తు చేయాలని కేంద్రాన్ని కోరుతున్నానని వాపోయారు. ఇన్ని రోజులకు తన కుమార్తె ప్రాణాలతో బయటపడినందుకు సోనమ్ తల్లి ఊపిరి పీల్చుకున్నారు. అయితే అల్లుడి హత్య వెనక ఎవరున్నారో తెలుసుకోవాలని అనుకుంటున్నామని అన్నారు. రాజా రఘువంశీ కుటుంబం మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో ట్రాన్స్‌పోర్టు వ్యాపారం చేస్తోంది. మే 11న అతడికి సోనమ్‌తో వివాహం జరగ్గా.. 20న హనీమూన్ కోసం ఈ నవ దంపతులు మేఘాలయకు వెళ్లారు. అయితే, ఈ జంట మే 22న ఓ ద్విచక్ర వాహనాన్ని అద్దెకు తీసుకొని మౌలాకియాత్ అనే గ్రామానికి చేరుకున్నట్లు- మేఘాలయ అధికారులు తెలిపారు. అక్కడే వారి ఆచూకీ గల్లంతు కాగా.. 11 రోజులకు రఘువంశీ మృతదేహం బయటపడింది. తాజాగా సోనమ్ ఉత్తరప్రదేశ్‌లోని గాజీపుర్‌లో పోలీసుల ఎదుట లొంగిపోయింది. ఆమెకు సహకరించిన మరో ముగ్గురిని కూడా అరెస్టు చేసినట్లు- తెలిపారు. రఘువంశీని చంపేందుకు అతడి భార్య సోనమ్ తమకు సుపారీ ఇచ్చినట్లు- నిందితులు విచారణలో వెల్లడించారు. ఆమెకు రాజ్‌కుశ్వాహ్ అనే వ్యక్తితో సంబంధం ఉందని, దాంతో ఆమె తన భర్త హత్యకు కుట్ర పన్నిందని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. సోనమ్ మాకు కాల్ చేసింది. మా సమాచారంతో పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. ఆమె చాలా భయపడిపోయింది. సోనమ్ లొకేషన్ ఉత్తర్‌ప్రదేశ్‌లో ఉంది. మధ్యప్రదేశ్‌లో ఇతర అనుమానితుల్ని అరెస్టు చేశారు. ఇక్కడ చాలా తేడా కనిపిస్తోంది. ఆమె చెప్పిన తర్వాతే ఏం జరిగిందనే దాన్ని మేం నమ్ముతాం అని మృతుడి సోదరుడు విపిన్ మీడియాకు వెల్లడించారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
Jai Bheem TV సామాన్యుడి ఆయుధంగా

# సమాజంలో రుగ్మతలను నిర్మూలించడమే పరిశోధన





**డాక్టర్ గడ్డం కృష్ణయ్య**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ యూనివర్సిటీ రాజనీతి శాస్త్రంలో విభాగ అధిపతి డాక్టర్ సంకినేని వెంకటయ్య ఆధ్వర్యంలో జరిగిన పరిశోధన విద్యార్థుల అవగాహన తరగతులలో డాక్టర్ గడ్డం కృష్ణయ్య బిఓఎస్ కీలక ఉపన్యాసం చేస్తూ భారత రాజ్యాంగం దేశ ప్రజాస్వామ్య నిర్మాణానికి ప్రాతిపదికగా ఉండే విశ్వవిద్యాలయం వంటిది. ఇందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు, సామాజిక రూపాంతరానికి కేంద్రీకృత పాత్ర పోషిస్తాయి. విధానాలు ఏకపక్షంగా రూపొందించబడినప్పటికీ, వాటిపై స్పందించే సామాజిక ఉద్యమాలు ప్రజాస్వామ్యానికి ప్రాణాధారంగా నిలుస్తున్నాయి. భారత ప్రభుత్వ విధాన నిర్మాణం, వాటి అమలు ప్రక్రియలు, సామాజిక ఉద్యమాల ప్రభావం, ఈ మధ్యగల పరస్పర సంబంధాలపై సామాజిక శాస్త్రాలు పరిశోధనా దృష్టితో సమాచార విశ్లేషణను అందిస్తాయి. భారతదేశంలో విధాన రూపకల్పన ఒక బహుళ-అభిరుచుల, బహుళ-స్థాయిల ప్రక్రియ. పార్లమెంట్ చర్చలు, నేషనల్ కమిషన్లు, నితి ఆయోగ్ వంటి సంస్థల సూచనలు, రాజకీయ పార్టీల మ్యానిఫెస్టోలు దీనిపై ప్రభావం చూపుతాయి. ఉదాహరణకు నూతన విద్యా విధానం (ఎన్ఈపి 2020), ఆయుష్మాన్ భారత్ వంటి విధానాలు ప్రజల సంక్షేమం దృష్ట్యా రూపొందించబడ్డాయి. పరిశోధనా ప్రశ్నలలో విధాన నిర్మాణంలో రాజకీయ వ్యవస్థ పాత్ర, ఎన్నికల మ్యానిఫెస్టోల ప్రభావం వంటి అంశాలు కీలకం. విధానాల అమలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో, స్థానిక పరిపాలన యంత్రాంగం ద్వారా జరుగుతుంది. ఎంఎన్ఆర్ఈజిఏ, స్వచ్ఛ భారత్ వంటి పథకాల అమలులో జిల్లాల స్థాయిలో ఉన్న వ్యత్యాసాలు పరిశీలించదగ్గ అంశాలు. పాలసీ అమలులో అవినీతి, పరిపాలనా సామర్థ్యం వంటి అంశాలు అధ్యయనానికి విలువైనవి. సామాజిక ఉద్యమాలు ప్రభుత్వ విధానాలకు ప్రత్యామ్నాయ ప్రజాభిప్రాయాలను ప్రతినిధ్యం వహిస్తాయి. రైతంగా ఉద్యమాలు, నర్మదా బచావో ఆందోళన్, షాహీన్ బాగ్ ఉద్యమం వంటి సంఘటనలు ఈ విషయాన్ని స్పష్టంగా తెలియజేస్తాయి. ఈ ఉద్యమాలు శాంతియుతంగా మార్పును కోరుతూ ప్రభుత్వ నిర్ణయాలను ప్రభావితం చేశాయి. సోషల్ మీడియా వేదికగా పుట్టుకొచ్చిన ఉద్యమాలు కూడా ప్రభావశీలంగా మారాయి. విద్యార్థులు డిజిటల్ పాలన, పర్యావరణ ఉద్యమాలు, పాపులిజం వంటి తాజా అంశాలపై పరిశోధన చేయవచ్చు. కేస్ స్టడీలు, ఇంటర్వ్యూలు, ఎన్నికల డేటా విశ్లేషణ, వంటి ఆధారిత మూలాల నుండి సమాచారం సేకరణ తదితర పద్ధతులు అనుసరించవచ్చు. భారత రాజకీయ వ్యవస్థను అధ్యయనం చేయాలనుకునే విద్యార్థులకు ప్రభుత్వ విధానాలు మరియు సామాజిక ఉద్యమాలు అత్యంత ప్రాధాన్యతగల పరిశోధన క్షేత్రాలు. పాలసీ రూపకల్పనలోని రాజకీయ వైఖరులు, సామాజిక ఉద్యమాల ప్రభావాలు, మారుతున్న పాలనా ధోరణులు.నేటి సమాజానికి అవసరమైన శాస్త్రీయ, ఆధారిత అధ్యయనాలను విద్యార్థులు చేయగలగాలి. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ వడ్లకొండ సత్యనారాయణ, డాక్టర్ వాడపల్లి నాగరాజు రాజనీతి శాస్త్ర, వివిధ సామాజిక శాస్త్రాలకు సంబంధించిన పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్ నీ ఆపివేయాలి





**విప్లవకారులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలి**
**వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

మధ్య భారతదేశంలో ఆదివాసులపై జరుగుతున్న దాడిని వ్యతిరేకిస్తూ, శాంతి చర్చలకు సుముఖంగా ఉన్న మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్చలను జరపాలని కాకతీయ యూనివర్సిటీలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శాంతి చర్చలు - విద్యార్థుల బాధ్యత అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సిపిఐ (మావోయిస్ట్) పార్టీ శాంతి చర్చల జరపాలని పలు దఫాలుగా ప్రకటనలు విడుదల చేసినా కేంద్ర ప్రభుత్వం చర్చలకు సానుకూలత చూపకపోగ వ్యతిరేకిస్తున్న సందర్భంలో సమాజంలో ఉన్న ప్రజలు ఏ పాత్ర వహించాలి అని మేధావులు, విద్యార్థి సంఘాలు చర్చించారు. డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వినర్ కామగోని శ్రావణ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామిక దేశం అయిన భారతదేశం శాంతిని కోరుకునే దేశం అని, మావోయిస్టులు చర్చలకు సానుకూలంగా ఉన్నా ప్రభుత్వం నుండి స్పందన లేకపోవడం సరికాదని, శాంతి చర్చలకు సానుకూల వాతావరణం ఏర్పడడానికి ముందుగా కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటన చేయాలనీ, ఆపరేషన్ కగార్ లో చనిపోయేవాళ్ళు ఈ దేశ పౌరులు, ఆదివాసులేననీ, ఏ సమస్య అయినా శాంతితో, చర్చలతోనే ముగుస్తుందనీ, ఆపరేషన్ కగార్ రాజ్యాంగ వ్యతిరేకమని, రాజ్యాంగం బద్ధంగా నడుచుకునే ప్రభుత్వాలు రాజ్యాంగాన్ని గౌరవించి విప్లవకారులతో చర్చలు జరపాలన్నారు. పౌర హక్కుల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు రమేష్ చందర్ మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరుతో విప్లవకారులను చంపడానికి వెళ్తున్న పోలీసులు, పారా మిలటరీ బలగాలు ఏకపక్షంగా కాల్పులు జరుపుతూ కనీసం విప్లవ కారుల శవాలను కూడా వారి కుటుంబ సభ్యులకు ఇవ్వకుండ, అమరుల కుటుంబ సభ్యుల పట్ల బీజేపీ ప్రభుత్వం కర్కషంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. అలాగే వీసీకె పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జిలుకర శ్రీనివాస్ మాట్లాడుతు రాజ్యాంగాన్ని ఉల్లంఘించే హక్కు ఏ ప్రభుత్వానికి లేదని, మధ్య భారతదేశంలో ఉన్న ఈ దేశ మూల వాసులపై కేంద్ర ప్రభుత్వ పార మిలటరీ బలగాల తీరును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, కేంద్ర ప్రభుత్వం వెంటనే విప్లవ కారులతో చర్చలు జరిపాలని, మధ్య భారతదేశంలో జరుగుతున్న రాజ్యాంగ ఉల్లంఘనలను ఆపివేయాలి అన్నారు. భారత్ బచావో రాష్ట్ర నాయకులు వెంగల్ రెడ్డి మాట్లాడుతూ మావోయిస్టు చర్చలకు సిద్ధం అని ప్రకటిస్తున్న కేంద్ర ప్రభుత్వం అంగీకరించకపోవడం రాజ్యాంగ వ్యతిరేకమే అన్నారు. సిపిఐ(యంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు రాచర్ల బాలరాజు మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ వలన ఆదివాసుల హక్కులు ప్రమాదంలో పడ్డాయని, ప్రజల జీవించే హక్కుపైన కేంద్ర ప్రభుత్వం దాడి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విరసం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు కుమారస్వామి, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కార్యదర్శి కుమారస్వామి, పీస్ కమిటీ రాష్ట్ర నాయకులు సాధిక్ అలీ, అభ్యుదయ రచయితల సంఘం నాయకులు శంకర్ నారాయణ మార్క్స, సైంటిఫిక్ స్టడీ ఫోరం(ఎస్ఎస్ఎఫ్) రాష్ట్ర కన్వీనర్ చార్వక, పి డి ఎస్ యు ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి మర్రి మహేశ్, టి ఎస్ డి ఎస్ ఏ రాష్ట్ర కన్వీనర్ క్రాంతికుమార్, బిఎస్ఎఫ్ కేయూ అధ్యక్షులు శివ, బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి జున్ను రాజు, తెలంగాణ స్టూడెంట్స్ ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు శ్రీధర్, ఏఐడీఎస్ఓ కేయు అధ్యక్షులు మధు, ప్రోగ్రెసీవ్ స్టూడెంట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు సనత్ జై సూర్య, డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ హనుమకొండ జిల్లా కన్వీనర్ ఉప్పుల శివ, బిఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు బొట్ల మనోహర్, యువ రచయితల సంఘం నాయకులు హథిరాంలతో పాటు పలు సంఘాల నాయకులు, ప్రజాస్వామ్యకవాదులు మేధావులు, విద్యార్థి సంఘ నాయకులు, యూనివర్సిటీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికి జైలు శిక్ష పలువురికి జరిమాన



**వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ**

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో వరంగల్ సీపీ సంప్రీత్ సింగ్ ఐపీఎస్, ట్రాఫిక్ ఏసీపీ టీ. సత్యనారాయణ పర్యవేక్షణలో డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన(51) మంది వ్యక్తులను, గౌరవ మేజిస్ట్రేట్ అబ్బోజు వేంకటేశం ఎదుట హాజరు పరచగా మాదాసి సురేష్ (29) తండ్రి రమేష్ అగ్రంపహాడ్, ఆత్మకూరు హన్మకొండ, బరుపతి ప్రసాద్ (38) తండ్రి ఎర్ర సాంబయ్య నారక్కపేట నర్సంపేట, వరంగల్ లకు మూడు రోజుల జైలు శిక్ష పడగా హుజురాబాద్ సబ్ జైలుకు పంపి, మిగత (49) మంది వ్యక్తులకు 60,800/-రూపాయల జరిమానా విధించారు. డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనాలు నడిపిన ఇద్దరి వ్యక్తులను కోర్టులో హాజరు పర్చగా వారికి 1800/- రూపాయల జరిమానా ను విధించారని వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ తెలిపారు.

## మైనారిటీ నాయకత్వాన్ని రేవంత్ కోరుకోవడం లేదా...?

**ముస్లింలకు మంత్రివర్గంలో చోటు ఏది....?**
**బీసీ రాజకీయాలు చేస్తున్న రేవంత్ బీసీ ముస్లింలకు పదవులు వద్దా...?**



**కరీంనగర్ జై భీమ్ న్యూస్ :**

జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎండి షాదుల్లా నిన్న తెలంగాణ రాష్ట్ర కేబినెట్ విస్తరణ పైన మాట్లాడుతూ మంత్రివర్గంలో ముస్లింలకు నాయకులకు చోటు కల్పించకపోవడం మైనారిటీలకు తీవ్ర నిరాశకు గురవ్వడం జరిగింది. మైనారిటీల అండతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారం రాగానే మైనారిటీలను పక్కన పెట్టడం రెండుసార్లు విస్తరణలో కూడా అవకాశం ఇవ్వకపోవడం మొత్తం మైనారిటీ సమాజాన్ని అవమ్మానించడమే అవుతుంది అని అన్నారు. రేవంత్ రెడ్డి కోసం తను గెలిచే సీటు త్యాగం చేసిన షబ్బీర్ నిజామాబాద్ నుండి పోటీ చేసి పోరాడి ఓడిన విషయం తెలిసిందే. ఉమ్మడి రాష్ట్రంలోనే వైఎస్ కేబినెట్ లో మంత్రిగా ఉండేవారు అన్ని రకాల అర్హత గల సీనియర్ నాయకుడి కే ఇలా పదవి ఇవ్వకుండా పక్కన పెట్టి అవమానించడం మొత్తం మైనారిటీలకు నిరాశ కలిగించే అంశం, డా.రియాజ్ కూడా పార్టీ కోసం కష్టపడ్డారు పార్టీ గడ్డు పరిస్థితిలో ఉన్న పార్టీని విడకుండా పార్టీ కోసం శ్రమించారు. ఎంఎల్ఏ గా పోటీ చేసి ఓడిపోయారు. వీరిద్దరి బీసీ నాయకులే ప్రత్యక్ష రాజకీయాల్లో పట్టున్న నాయకులు పార్టీ అధికారంలోకి రావడానికి కృషి ఎనలేనిది అయిన వీరికి ఎంఎల్ సి ఇచ్చి కేబినెట్ లో చోటు కల్పించక పోవడం నిరాశ కలిగించింది. అయినా విస్తరణలో భాగంగా అవకాశాలు ఇస్తారనుకుంటే వీళ్లకు నామినేటెడ్ పదవులు అంటగట్టి పక్కన పెట్టడం మైనారిటీ సమాజాం తీవ్ర నిరాశకు లోనయ్యింది. అప్పుడు మైనారిటీ నాయకుడు షబ్బీర్ అలీ పైన పోటీ చేసి ఓడించాలని కేసీఆర్ కుట్రలు చేస్తే నేడు ఎరు దాటాక తెప్ప తగిలేసినట్లు రేవంత్ రెడ్డి మైనారిటీలకు రాజకీయ నాయకత్వం లేకుండా చేసే కుట్రలో భాగంగానే మంత్రి పదవి ఇవ్వడం లేదని స్పష్టం అవుతోంది. ముస్లిం సమాజాన్ని రాజకీయాల నుండి తప్పించే కుట్రాగానే చూడాల్సి వస్తుందని అన్నారు.

## వైస్ ఛాన్సలర్ నుంచి నియామక ఉత్తర్వులు అందుకుంటున్న డాక్టర్ ముంజుం శ్రీనివాస్





**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ విశ్వవిద్యాలయ మైక్రో బయాలజీ విభాగ సహాయ ఆచార్యులు డాక్టర్ శ్రీనివాస్ ముంజుంకు విశ్వవిద్యాలయ దూర విద్య కేంద్ర సైన్సు విభాగ ల అసిస్టెంట్ డైరెక్టర్ గా వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఒక సంవత్సర కాలానికి నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసారు, డాక్టర్ ముంజుం శ్రీనివాస్ గతంలో మైక్రో బయాలజీ విభాగ అధిపతి గా, మైక్రో బయాలజీ విభాగ పాఠ్య ప్రణాళిక అద్యక్షులుగా, ఎస్సీ, ఎస్టీ సెల్ సంచాలకులుగా, యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్సు కాలేజీ న్యాక్ కోఆర్డినేటర్ గా పని చేసారు. ప్రస్తుత అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బి. వెంకట గోపినాద్ పదవి కాలం పూర్తి కావటం తో ఈ ఖాళి ఏర్పడింది, పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ ముంజుం శ్రీనివాస్ ను అబినందించారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఐఫోన్ తిరిగి బాధితుడికి అప్పగించిన సుబేదారి పోలీసులు

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధి సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలోని డి. రవీందర్ రెడ్డి అద్వకేట్స్ కాలనీ, హనుమకొండ అనే వ్యక్తి ఈ నెల 9న పని నిమిత్తం అద్వకేట్స్ కాలనీ నుండి సుబేదారికి వచ్చే క్రమంలో మార్గమధ్యంలో తన సెల్ ఫోన్ ను ప్యాంట్ జేబులో నుండి జార విడిచినాడు. తను ఎంత వెతికిన కనిపించకపోయేసరికి డి. రవీందర్ రెడ్డి వెంటనే డయల్ 100 కాల్ సుబేదారి పోలీస్ స్టేషన్ వారికి చేయగా బ్లూ కోల్ట్స్ కానిస్టేబుల్ డి. అఖిల్, మహిళా హెడ్ కానిస్టేబుల్ అరుణలు వెంటనే స్పందించి నిమిషాల వ్యవధిలోనే పోగొట్టుకున్న సెల్ ఫోన్ అతనికి అప్పగించినారు. చక్కచక్యంగా వ్యవహరించి సిబ్బంది చేసిన పనికి హర్షం వ్యక్తం చేసిన బాధితుడు.



# ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



హనుమకొండ జిల్లా కలెక్టరేట్ నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అర్జీలను స్వీకరించిన కలెక్టర్, జిల్లా అధికారులు

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు సత్వర పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు అందించిన అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజలు అందించిన అర్జీలపై సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ, గృహ నిర్మాణ, భూ రికార్డులు సర్వే, విద్యుత్, మున్సిపల్, విద్య, సాగునీటిపారుదల, మెప్మా, వైద్య ఆరోగ్య, కుడా, ఉపాధి కల్పన, తదితర శాఖలకు సంబంధించి 137 అర్జీలను ప్రజలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, హనుమకొండ, పరకాల ఆర్డీఓలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పోలీసుల వాహనాన్ని పేల్చేసిన మావోయిస్టులు?



మృతిచెందిన పోలీస్ అధికారి మృతి

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

మావోయిస్టులు ప్రతీకార దాడులకు దిగారు. ఇటీవల భద్రతాబలగాలు జరిపిన వరుస ఎన్‌కౌంటర్లలో పలువురు మావోయిస్టు అగ్రనేతలతోపాటు భారీ సంఖ్యలో మావోయిస్టులు మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో మావోయిస్టులు ప్రతీకార దాడులకు పాల్పడు తున్నట్లు తెలుస్తుంది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లాలో మావోయిస్టులు పోలీసుల వాహనాన్ని పేల్చేశారు.ఆంధ్రప్రదేశ్ సరిహద్దు ప్రాంతం కొంటా సమీపంలోని చిక్వార్‌గూడ గనిలో మావోయిస్టులు పొక్లెయిన్‌ను కాల్చివేశారు. సోమవారం ఉదయం ఘట న స్థలాన్ని పరిశీలించడానికి కొంటా ఏఎస్పీ ఆకాశ్ రావు, పోలీస్ అధికారులు వెళ్లారు. కొంటా సమీపంలోని డోంద్రాలో ఐఈడీ బాంబుతో మావోయిస్టులు పోలీస్ వాహనాన్ని పేల్చేశారు. దీంతో ఏఎస్పీతో సహా పలువురు పోలీసులకు తీవ్ర గాయాలయ్యాయి. ఏఎస్పీ అకాశ్ రావును ఆస్పత్రికి తరలిస్తుండగా మృతిచెందాడు. ఈ ఘటనలో డీఎస్పీ, సీఐ సహా పలువురు పోలీసులకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న బలగాలు సంఘటన స్థలికి చేరుకున్నాయి. మావోయిస్టుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

# నేరాల నియంత్రణకు వలస కార్మికుల వివరాల సేకరణ

మడికొండ ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ పోలీస్ కమిషనర్, ఏసిపిల ఆదేశానుసారం మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నందు పని చేస్తున్న వివిధ రాష్ట్రాలకు చెందిన సుమారు 300 మంది కార్మికులతో సమావేశంలో మడికొండ ప్రాంతంలో నేరాలను అదుపుచేయడం కోసం వివిధ రాష్ట్రాల నుండి వలస కార్మికుల యొక్క వివరాలు తీసుకోవడం జరిగింది. అంతేగాక వారు ఏదైనా గంజాయి ఇతర మత్తు పదార్థాలకు అలవాటు ఉన్నట్లయితే అవి మానుకోవాలని వారి మీద ఏదైనా వారి రాష్ట్రాలలో కేసులు నమోదైనట్లయితే అట్టి వివరాలు కూడా పోలీస్ వారికి సమర్పించాలని మడికొండ



# భూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రెవిన్యూ సదస్సులు





మండల తహసీల్దార్ చల్లా ప్రసాద్

**హన్మకొండ జిల్లా (హసన్ పర్తి) జై భీమ్ న్యూస్**

తెలంగాణ ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సులు (ఈ నెల 3 నుండి 20 వరకు) రైతులు సద్వినియోగం చేసుకోవా%ఎ%లని హసన్ పర్తి తహశిల్దార్ చల్ల ప్రసాద్ కోరారు. సోమవారం రోజున హసన్ పర్తి మండలంలోని పెంబర్తి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగింది. ఇందులో మొత్తం 190 అప్లికేషన్స్ రావడం జరిగిందని, అందులో ఎక్కువగా సాధాబైనామా అప్లికేషన్స్ రావడం జరిగిందని తహసీల్దార్ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ రహీం పాషా, రెవిన్యూ ఇన్స్పెక్టర్ లు ఫాజిల్, రాజేంద్ర ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ లు, రికార్డు అసిస్టెంట్ లు గౌస్, నర్సింహులు, సతీష్, కిరణ్, విఆర్ఎలు అనిల్, హిమేష్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# గీసుగొండ ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సాంబశివరావు



**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు ఆకస్మికంగా ఆరోగ్య కేంద్రము గీసుకొండలో పర్యటించి వైద్యాధికారులను, వైద్య సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి, సమయపాలన గురించి వివరించడం జరిగింది. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీలు, వ్యాధి నిరోధక టీకాలు, అందించాలన్నారు. అనవసరమైన శస్త్రచికిత్సలు చేయకుండా సాధారణ ప్రసవాలు జరిగేటట్లు ప్రోత్సహించాలి అని సూచించారు. సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధులు నిర్ధారణ పరీక్షలు చేయించి తగు చికిత్సలు అందించాలని కోరినారు. క్యాన్సర్, పాలియాటివ్ కేర్ సర్వేలో గుర్తించిన వారికి సేవలు అందించాలని కోరినారు. ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండడానికి ప్రయత్నం చేయాలని తెలిపినారు. ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినట్లయితే వెంటనే వైద్య సిబ్బంది ద్వారా తగు చికిత్సలు తీసుకోవాలని కోరినారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు పల్లె దవఖానాలు ప్రజల ఆరోగ్య అవసరాలకు నిర్మించినారు. కాబట్టి సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలన్నారు. వైద్యాధికారులు, సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి సిబ్బంది విధుల గురించి తగిన సూచనలు చేశారు. సమయపాలన పాటించని ఉద్యోగులపై చర్యలు ఉంటాయని తెలిపినారు. సీజనల్ కనుకూలంగా వచ్చే ఆరోగ్య సమస్యలు నీళ్ల విరోచనాలు, బంక విరోచనాలు, అంటువ్యాధులు, వడదెబ్బ గురించి ప్రజలలో అవగాహన కల్పించాలని ఎండ దెబ్బకు గురి అయిన వారికి ప్రథమ చికిత్స చేయాలని, ఎలాంటి వ్యాధులకు గురి అయిన వెంటనే వారికి తగిన చికిత్సలు అందించాలని కోరారు. ఎండాకాలంలో ప్రతి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో, ఆరోగ్య కేంద్రాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఓఆర్ఎస్ కార్నర్ పెట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు స్థానిక డాక్టర్లు , పల్లెదవ ఖానా డాక్టర్లు, ఎల్డి కంప్యూటర్ నాగరాజు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ సంక్షేమ చట్టాల రద్దు

రద్దు చేసిన వాటిని పునరుద్దరించాలి
కేంద్రానికి జర్నలిస్ట్ సంఘాల నిరసన

**విశాఖపట్టణం,జూన్9(జై భీమ్ న్యూస్):**

దేశవ్యాప్తంగా వర్కింగ్ జర్నలిస్టులకు సంబంధించిన రెండు చట్టాలను కేంద్రం రద్దు చేయడం తగదని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, విశాఖ జిల్లా అధ్యక్షులు పి.నారాయణ అన్నారు. ఆయా రెండు చట్టాల రద్దును నిరసిస్తూ ... సోమవారం కలెక్టరేట్ ఎదుట వర్కింగ్ జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలతో శాంతియుత నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ... వర్కింగ్ జర్నలిస్టులకు సంబంధించిన చట్టం 1955లో కేంద్రం అమల్లోకి తేవడం జరిగిందన్నారు. అలాగే వేతనాలు చెల్లింపునకు సంబంధించిన చట్టం 1958 నుంచి అమలు చేయడం జరిగిందన్నారు. అటువంటి చట్టాలను 70 ఏళ్ల తర్వాత రద్దు చేయడం వల్ల జర్నలిస్టులకు తీవ్రంగా నష్టం వాటిల్లే అవకాశం ఉందన్నారు. కాబట్టి కేంద్రం రద్దు చేసిన ఈ రెండు చట్టాలను జర్నలిస్ట్ ల పరిస్థితులు దృష్టి లో ఉంచుకొని తక్షణమే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే వర్కింగ్ జర్నలిస్టుల పరిస్థితి దయనీయంగా మారిందని అభిప్రాయపడ్డారు. జర్నలిస్టులకు పూర్తిస్థాయిలో సంక్షేమం కొరవడిందని, అలాగే ఉద్యోగ భద్రతతో పాటు- వేతనాలు చెల్లింపులు, దాడుల నియంత్రణకు సంబంధించి సరైన చట్టాలు లేవని, అందువల్లే మీడియా కమిషన్ ఏర్పాటు-ను తాము ఎప్పటినుంచో స్వాగతిస్తున్నామన్నారు. వీటితోపాటు- అటాక్స్ కమిటీలు, ఇతర ప్రభుత్వ కమిటీ-ల్లో కూడా జర్నలిస్టుల సంఘాలకు విధిగా ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి జి. శ్రీనివాసరావు,బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల జిల్లా అధ్యక్షులు ఇరోతి ఈశ్వర్ రావు,కార్యదర్శి కె. మదన్.చిన్న మధ్య తరహా పత్రికల సంఘం అధ్యక్షుడు జగన్మోహన్, జర్నలిస్టు నేతలు వి. శ్రీనివాసరావు, కృష్ణ మూర్తి నాయుడు, శ్రీనివాస్ నాయుడు, కామన్న, కె.వి శర్మ, చక్రి,నాయుడు, సత్య నారాయణ, శ్రీ లత, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలు జరిగే స్థలాన్ని పరిశీలించిన ఈఈ ఆర్ అండ్ బి అధికారులతో పోలీస్ ఇన్స్పెక్టర్ చేరాలు



**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ లోని హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉనికిచర్ల నుండి నిరూప్ నగర్ వెళ్లే దారిలో ప్రతినిత్యం ప్రమాదాలు జరుగుతుండడంతో హసన్ పర్తి పోలీస్ ఇన్స్పెక్టర్ చేరాలు ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్ బాబు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజులతో ప్రమాద స్థలాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ చేరాలు రోడ్డు ప్రమాదాలు జరగడానికి గల కారణాలు తెలుసుకొని నియంత్రించడానికి రంబుల్ స్ట్రీప్స్ ఏర్పాటు చేయవలసిందిగా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(డిఈఈ) ఆర్ అండ్ బి కి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్ బాబు తెలిపారు.

# షీ టీమ్స్, సైబర్ నేరాలపై కరిమాబాద్ ప్రభుత్వ పాఠశాలలో అవగాహన సదస్సు

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ కమీషనరేట్ సీపీ ఆదేశాల మేరకు షీ టీమ్స్ మహిళా %జ×% సుజాత కరిమాబాద్ గౌట్ హై స్కూల్లో షీ టీమ్స్, డ్రగ్స్, సైబర్ నేరాలపైన, షీ టీమ్స్, విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. షీ టీమ్స్ మహిళ సీఐ సుజాత మాట్లాడుతూ షీ టీమ్స్, సైబర్ నేరాలపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి స్కూల్ కాలేజీలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, ఎటిఎం కార్డ్ వివరాలు, ఓటీపీ వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని అన్నారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100కు సమాచారం ఇవ్వాలన్నారు. ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను వేధింపులకు గురి చేస్తే వరంగల్ షీ టీం ఫోన్ నెంబర్ 8712685142 కి సమాచారం ఇవ్వండి మీయొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని తెలిపారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డీపీలుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దు ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించొద్దు అని అన్నారు. యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. పుట్టిన తేదీలను,ఫోన్ నెంబర్లను పాస్వర్డ్ గా పెట్టుకోవద్దు అని సూచించారు. సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్వర్డ్లు పెట్టుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్ మాస్టర్, షీ టీమ్స్ ఇన్స్పెక్టర్ కె. సుజాత, ఉపాధ్యాయునిలు, 200 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem

# వికసిత్ కృషి సంకల్ప అభియాన్‌లో శాస్త్రవేత్త డా. నిర్మల మెట్ట



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కృషి విజ్ఞాన కేంద్రం మామునూరు వారి ఆధ్వర్యంలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం రాయపర్తి మండలంలోని తిరుమలాయపల్లి, గన్నారం గ్రామాల్లో నిర్వహించబడినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డా. నిర్మల మెట్ట వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త మాట్లాడుతూ వికసిత్ కృషి సంకల్ప అభియాన్ ముఖ్య ఉద్దేశాన్ని తెలియజేశారు. రైతులు ఆదాయం పెంపొందించే మార్గాలు, వ్యవసాయంలో యాంత్రికరణ, కేంద్ర ప్రభుత్వ రుణాలు నేల, నీటి సంరక్షణ గురించి తెలియజేశారు. డా. సిహెచ్. సౌమ్య సేద్య విభాగ శాస్త్రవేత్త పత్తిలో అధిక సాంద్రత పత్తి సాగు వరి రకాలు, పెసర మరియు మినుములో నూతన వంగడాలు గురించి తెలియజేశారు. వ్యవసాయ విస్తీర్ణ అధికారి కావ్య రైతు బీమా, వారి సూచనల గురించి చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రీసెర్చ్ ఫెలో హర్షారెడ్డి, పంచాయతీ సెక్రెటరీ రైతులు పాల్గొన్నారు.

## గీసుకొండలో వృద్ధురాలి దారుణ హత్య

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ జిల్లా గీసుకొండ మండలంలో ఓ వృద్ధురాలు హత్యకు గురైంది. పోలీసుల వివరాల ప్రకారం.. స్తంభంపల్లికి చెందిన స్వరూప(65)కు కొడుకు, ఇద్దరు కూతుళ్లు. కొడుకు హనుమకొండలో ఉంటుండగా తల్లి స్వగ్రామంలో ఉంటోంది. ఆదివారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు స్వరూప ఇంట్లోకి చొరబడి తలపై కొట్టి హత్య చేసి ఆమె ఒంటిపై ఉన్న బంగారాన్ని దోచుకెళ్లారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.

# మంత్రి అడ్లూరిని కలిసిన డాక్టర్ జేరిపోతుల పరశురామ్

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

తెలంగాణ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మాదిగను నియమించడం శుభపరిణామం అని కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జేరిపోతుల పరశురామ్ అన్నారు. సోమవారం హైదరాబాద్ మినిస్టర్ కోటర్స్ లో అడ్లూరి లక్ష్మణ్ ని కలసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటో కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో ముదిరించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆశాజ్యోతి ధర్మపురి శాసనసభ్యులు సభ్యులు అంబేద్కర్ వాది అడ్లూరి లక్ష్మణ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ ఉపాధ్యక్షులు బొల్లి స్వామి గ్యాదరి యాకన్న తదితరులు పాల్గొన్నరు.



# అర్హులైన ప్రతి ఒక్కరికీ దశల వారిగా ఇందిరమ్మ ఇల్లు







**ఇల్లు మంజూరు అయిన లబ్ధిదారులు త్వరగా ఇండ్ల నిర్మాణం పూర్తి చేయాలి**

**ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకుఎంపిక సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు**

**నేరుగా లబ్ధిదారుల ఖాతాలో 4విడతలలో 5లక్షలు రూపాయల నగదు జమ అవుతాయి**

**ఇందిరమ్మ రాజ్యంలోనే పేద ప్రజల సొంత ఇంటి కల సాకారం అవుతుంది**

**వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్. నాగరాజు**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

పేదవారి సొంతింటి కల నెరవేర్చాలనే లక్ష్యంతో హన్మకొండ అంబేద్కర్ భవన్ నందు వర్ధన్నపేట నియోజకవర్గం 13 డివిజన్ల పరిధిలోని 1,2,3,43,44,45,46,55,56,64,65,66 డివిజన్ల పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సుమారు 750 మందికి మంజూరు పత్రాలను మేయర్ గుండు సుధారాణి, మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే లతో కలిసి అందజేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తొలుత ఎమ్మెల్యే నాగరాజు ను కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, మేయర్ గుండు సుధారాణి పుష్పగుచ్చాలను అందజేసి శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ దశల వారిగా ఇందిరమ్మ ఇల్లును ప్రభుత్వం మంజూరు చేస్తుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 22వేల 500కోట్లతో 4లక్షల 50వెల ఇళ్ల నిర్మాణం చేపట్టిందని తెలిపారు. అందులో భాగంగా వర్ధన్నపేట నియోజకవర్గంలో 175 కోట్లతో 3 వేల 500 ఇల్లు నిర్మించబోతున్నట్లు వెల్లడించారు. ఇందులో ఒక్కో ఇంటికి 5లక్షల చొప్పున 4 విడతలలో నేరుగా లబ్ధిదారు ఖాతాలలో జమ చేయనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక రాజకీయాలకు అతీతంగా, అత్యంత పారదర్శకంగా జరిగిందని అన్నారు. అధికారులు గ్రామాలలో లబ్ధిదారులను, గ్రామస్తులను వెంట పెట్టుకొని ఒకటికి రెండుసార్లు సర్వే చేసి ఎంపిక చేశారాని అన్నారు. నియోజకవర్గంలో మొత్తం 20వేల దరఖాస్తులు వస్తే 8వేల మందిని అర్హులుగా గుర్తించారాని తెలిపారు. అయితే అందరికీ ఒకేసారి ఇల్లు రావని, మొదటి విడతలో రాని వాళ్లకు రెండవ విడతలో అవకాశం వస్తుందని వివరించారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అధైర్యపడవద్దని అర్హులైన వారికీ ఇల్లు ఇచ్చే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎవరైనా డబ్బులు ఇచ్చినట్లు తెలిస్తే ఇల్లు రద్దు చేసి డబ్బులు తీసుకున్న వారిపై కచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు. అవినీతికి ఆస్కారం లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించడమే తన లక్ష్యం అని స్పష్టం చేశారు. ప్రజా పాలనలో ఇప్పుడు ఎక్కడ అవినీతికి ఆస్కారం లేకుండా ఒక్క రూపాయి ఖర్చు లేకుండా నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించాలనే సంకల్పంతో పని చేస్తున్నామని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా సన్న బియ్యం అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. దేశంలో ఏక కాకంలో 21 వేల కోట్లు రుణమాఫీ చేసిన ఘనత తమ ప్రజా ప్రభుత్వానికే దక్కుతుందని స్పష్టం చేశారు. సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహిస్తూ క్వింటాకు 500 బోనస్, రైతు భరోసా, మహిళల కోసం ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అద్భుతంగా కొనసాగిస్తుందని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వంపై 8లక్షల కోట్ల అప్పు ఉన్నా వాటికీ మిత్తిలు, వాయిదాలు చెల్లిస్తూ, ఇటు సంక్షేమ పథకాలను అటు అభివృద్ధి పనులను కొనసాగిస్తోందని దీనిని ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. పేదవారు ఇల్లు కట్టుకునేందుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విధంగా ఇసుక పాలసీ తీసుకుని వచ్చి ప్రభుత్వమే ఇసుక తీసుకోవచ్చి కేవలం రవాణా ఖర్చుతో లబ్ధిదారులకు ఇసుక అందించే విధంగా కృషి చేస్తుంది అన్నారు.అలాగే మీకు ఏ సమస్య ఉన్న నా డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 కి ఫోన్ చేసి మీ సమస్య తెలియజేసే త్వరితగతన మీ సమస్య పరిష్కరించే విధంగా కృషి చేస్తాను అన్నారు. నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన పేద వాళ్ళకి ఇవ్వాలన్నది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన అని పేర్కొన్నారు. వారి ఆలోచనలను దృష్టిలో పెట్టుకొని దీని గురించి ప్రత్యేకంగా మన ఇన్చార్జి మినిస్టర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మన అన్న నాగరాజు కూడా కమిటీలో కూర్చొని ఎవరైతే నిజమైన పేదలకు ఇల్లు రావాలనే ఉద్దేశంతో సర్వే నిర్వహించడం జరిగిందన్నారు. సర్వేలో ఎవరైతే అర్హులైన వాళ్ళు ఉన్నారో వాళ్లందరికి కూడా ఇందిరమ్మ ఇల్లు రావడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు. అర్హులైన పేద వాళ్ళందరూ ఎంతమంది కట్టుకుంటారో అంత మందికి దశలవారీగా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని అన్నారు. గతంలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్నటువంటి రేషన్ కార్డులను రాష్ట్ర ప్రభుత్వం వస్తుందన్నారు. రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తూ ప్రతి పేద వాళ్ళు తినేటటువంటి ఒక మంచి అవకాశాన్ని ముఖ్యమంత్రి కల్పించారని పేర్కొన్నారు. రాజీవ్ వికాసం పథకం ద్వారా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల అందించే ప్రక్రియ సాగుతోందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుంచి ఎంతోమంది లబ్ధిదారులు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, గ్యాస్ కనెక్షన్లు, ఉచిత విద్యుత్ కోసం ప్రజాపాలన కౌంటర్ల ద్వారా దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. స్వీకరించిన దరఖాస్తులను వివిధ దశలలో వాటిని ఆన్లైన్ చేసి మీ ఇంటి ముందుకే వచ్చి మీ సమక్షంలోనే ఇందిరమ్మ కమిటీ సభ్యుల సమక్షంలో లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా అధికారులు చేపట్టినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని సొంతింటి కలను సహకారం చేసుకోవాలన్నారు. ప్రతి నిరుపేదకు ఇల్లు అదే విధంగా, రేషన్ కార్డు ఇచ్చే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఎవరైతే ఇప్పుడు ఇల్లు రాని వాళ్ళు నిరాశ చెందాల్సిన అవసరం లేదని, విడతల వారీగా ఇండ్లు మంజూరు అవుతాయన్నారు. లబ్ధిదారులు ఎంత త్వరగా ఇల్లు ప్రారంభించుకొని పూర్తి చేసుకుంటే అంతగా బిల్లులు వస్తాయన్నారు. ప్రతి ఒక్కరికి ఆన్లైన్ లోనే పేమెంట్ అవుతుందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాలను అందుకున్న ఆయా డివిజన్లకు చెందిన లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయా డివిజన్లకు సంబంధించిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను ఎమ్మెల్యే, మేయర్, కమిషనర్, అదనపు కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. మంజూరు పత్రాలను అందుకున్న పలువురు లబ్ధిదారులు తమ సొంతింటి కలను సాకారం చేస్తున్నందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ రవీందర్, డిఈ సిద్ధార్థ నాయక్, ఇతర అధికారులు, కార్పొరేటర్లు, లబ్ధిదారులు, మహిళలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం


**రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ (సీతక్క)**

**పెట్రోల్ పంప్ ఏర్పాటు అనువైన స్థలాలను వెంటనే ఎంపిక చేయాలి**

**సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన భూములను 10 రోజుల్లో గుర్తించాలి**

**జూన్ 12న పండగ వాతావరణంలో పాఠశాలల పున ప్రారంభం చేయాలి**

**బడి బాట, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి సీతక్క**





**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలో కోటి మంది మహిళా సంఘాల మహిళలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంతో పలు కార్యక్రమాలు చేపడుతున్నామని రాష్ట్ర పంచాయతీ రాజ్ %డ% గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ (సీతక్క), సి.ఎస్ కే.రామ కృష్ణా రావు లతో కలిసి బడి బాట, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. మంత్రి వర్యులు దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ.. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక కార్యక్రమాలు చేపట్టామని ఇందులో భాగంగా మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ పంప్ లను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లాలలో మహిళా సంఘాలకు పెట్రోల్ పంప్ ఏర్పాటుకు అనువైన స్థలాలను ఎంపిక చేయాలని, ఒక పెట్రోల్ పంప్ ఏర్పాటు వల్ల 10 కుటుంబాలు బాగు పడతాయని మంత్రి అధికారులను ఆదేశించారు. మహిళా సంఘాల ద్వారా రైస్ మిల్స్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల స్థాపన, ఆర్టీసీ కు అద్దె బస్సులు నడపడం వంటి అనేక కార్యక్రమాల అమలు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. నవంబర్ నాటికి జిల్లాలో చేపట్టిన నూతన ఇందిరా మహిళా శక్తి భవనాలు పూర్తి చేయాలని ఈ మహిళా శక్తి భవనాలకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా గత నవంబర్ మాసంలో శంకుస్థాపన చేసుకున్నామని, చాలా జిల్లాలో వీటి పురోగతి ఆశించిన స్థాయిలో లేదని అన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్ల సమన్వయం చేసుకుంటూ నిర్దేశించుకున్న గడువు లోపు పనులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు ఏకరూప దుస్తులు కుట్టు పనులు వేగంగా జరిగాయని, దీనికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. జూన్ 12న పాఠశాలలో పునః ప్రారంభోత్సవం సందర్భంగా పండగ వాతావరణం లో పిల్లలకు ఏకరూప దుస్తులు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల పునః ప్రారంభోత్సవం సందర్భంగా పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రం చేయాలని పిచ్చి మొక్కలను పూర్తిస్థాయిలో తొలగించాలని, వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాలు, గిరిజన ప్రాంతాల్లో మహిళలకు అవగాహన కల్పిస్తూ నూతన మహిళ సంఘాలను ఏర్పాటు చేయాలని, పేదరికం అధికంగా ఉండే ప్రాంతాలలో అవగాహన కల్పిస్తూ మహిళా గ్రూపుల వల్ల కలిగే బెనిఫిట్స్ పై అవగాహన కల్పించాలని అన్నారు. ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల దగ్గర రుణాల కోసం మహిళలు పోయే దుస్థితి రాకుండా, జిల్లాలో పూర్తి స్థాయిలో నూతన మహిళా సంఘాలను తయారు చేసి మహిళలను గ్రూపు లలో చేర్పించాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల ఏర్పాటు ప్రక్రియ గాంధీ జయంతి నాటికి పూర్తి చేయాలని అన్నారు. ప్రతి జిల్లాలో మహిళా సంఘాల ద్వారా విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కోసం సబ్ స్టేషన్ పరిధిలో 8 ఎకరాల అనువైన భూమి 10 రోజుల్లో గుర్తించాలని అన్నారు. సీ.ఎస్ కె.రామ కృష్ణా రావు మాట్లాడుతూ.. ప్రస్తుతం రాష్ట్రంలో బడి బాట కార్యక్రమం నడుస్తుందని, ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యా సంవత్సరం ప్రారంభంలో తీసుకోవాల్సిన చర్యలు సంపూర్ణంగా చేపట్టాలని అన్నారు. విద్యార్థుల మీద, ఉపాధ్యాయుల జీతాలు పట్ల, పాఠశాలల మౌలిక వసతుల కల్పన కోసం ప్రభుత్వం భారీ ఎత్తున నిధులు ఖర్చు చేస్తుందని, సంపూర్ణంగా వినియోగం లోకి రావాలని అన్నారు. 100 శాతం పిల్లలు బడులలో ఎన్ రొల్మెంట్ కల్గి ఉండాలని అన్నారు.బడికి వచ్చే పిల్లలకు నాణ్యమైన విద్య అందేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. వేసవి సెలవులలో జిల్లా కలెక్టర్ల సహకారంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దాదాపు లక్షా 12 వేల ఉపాధ్యాయులకు 5 రోజుల పాటు నూతన బోధన పద్ధతుల పై శిక్షణ అందించామని అన్నారు. 10వ తరగతి పూర్తిగా సాధించిన విద్యార్థులు తప్పనిసరిగా పై చదువులు చదివేలా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపాలని సీ.ఎస్ సూచించారు. పాఠశాలలు ప్రారంభించిన మొదటి రోజే పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తుల పిల్లలకు పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. బడి బాట కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సదుపాయాలు, ఏ.ఐ టూల్స్ ద్వారా అందిస్తున్న ప్రాథమిక విద్య, డిజిటల్ తరగతులు, పాఠశాలల్లో వచ్చిన మార్పులను వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్స్ పెంచాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలతో ప్రత్యేక సమావేశంలో నిర్వహించే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఎన రోల్మెంట్ గురించి చర్చించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 20 లక్షల పైగా విద్యార్థులు చదువుతున్నారని, పిల్లలు ఏం నేర్చుకుంటున్నారు బడులలో అనే అంశం పట్ల మనం మరింత మెరుగు పర్చుకోవాల్సి ఉంటుందని అన్నారు. తొలిమెట్టు కార్యక్రమం మరింత సమర్ధవంతంగా అమలు చేయాలని, దీని పై కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహించి రెగ్యులర్ గా తనిఖీలు చేయాలని సీ.ఎస్ ఆదేశించారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను రూపొందించాలని పెట్టుకున్న లక్ష్యం నెరవేరాలంటే మహిళలను భాగస్వామ్యం చేయడం చాలా కీలకమని సీ.ఎస్ పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద వివిధ వాణిజ్య వ్యాపార యూనిట్ల మహిళల చే గ్రౌండింగ్ చేయాల్సి ఉంటుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల ఏకరూప దుస్తులు కుట్టిన మహిళలందరికి కుట్టు కూలీ 75 రూపాయల ప్రభుత్వం విడుదల చేసిందని, ఈ నిధులను సంబంధిత మహిళలకు త్వరగా చేరేలా చూడాలని అన్నారు. 110 కోట్ల రూపాయలతో 22 నూతన జిల్లాలో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి భవనాలను నిర్మిస్తుందని, వీటిలో ప్రభుత్వం 19 కోట్ల రూపాయల విడుదల చేసిందని, కలెక్టర్ స్థానిక పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో రివ్యూ నిర్వహించి పనులు వేగవంతం చేయాలని, నవంబర్ 19 నాటికి ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణం పూర్తి కావాలని అన్నారు. నారాయణపేట జిల్లాలో మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ పంప్ ఏర్పాటు చేశామని , అదే విధంగా అన్ని జిల్లాలలో పెట్రోల్ పంప్ ఏర్పాటు చేసేందుకు కలెక్టర్ అనుకూలంగా ఉన్న 6 నుంచి 10 గుంటల భూమి గుర్తించాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిఆర్డిఓ మేన శ్రీను, జిల్లా విద్యాశాఖ అధికారులు, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాలియుగానికి కారణజన్ముడు మహేంద్ర నాథుడు

## కోట్ల మందికి తన జీవితం ఆదర్శాన్ని నింపారు

## మానవతా రూపంలో మహోన్నత శక్తిగా ఎదిగారు

## మహేంద్ర నాథ్ పుట్టుక చరిత్రే.... మరణం చరిత్రే

## నేటి సమాజంలో కొరవడిన నాటి మహేంద్ర నాథుని జీవన విధానం



హైదరాబాద్ (జై భీమ్ న్యూస్)

మానవ జన్మలో కలకాలం నిలిచిపోయే విధంగా జీవనంతోపాటు మరణాన్ని కూడా ఒక చరిత్రగా మలుచుకున్న మహనీయులు కలియుగంలో కారణజన్ములు పుట్టపాక మహేంద్ర నాథ్ తన ఆదర్శవంతమైన జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవచ్చని డాక్టర్ బరిగెల శివ తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. అవకాశాలు దొరికితే స్వార్థంతో జీవించే నేటి దినాల్లో తన జననం మొదలుకొని మరణాంతరం వరకు ఒక్క రోజును కూడా వృథా చేయకుండా ఆదర్శవంతమైన జీవితానికి అద్దం పట్టే విధంగా తన లైఫ్ స్టైల్ కొనసాగించిన మహేంద్ర నాథుని ఎంత పొగిడిన తనివి తీరడం లేదన్నారు. తన జీవిత విధానం... జీవనశైలిని... పలు విభాగాలుగా చూడవచ్చునన్నారు.

**జననం..**

జూన్ 10వ తేదీ 1926వ సంవత్సరంలో పుట్టపాగ మహేంద్ర నాథ్ జొన్నల బొగుడ గ్రామంలో బాలమ్మ-మశన్న అనే పుణ్య దంపతులకు సోమశిల సమీపంలో ఉన్న సంగమేశ్వర ఆలయ దర్శనం అనంతరం దేవదేవుడైన శివుని అంశగా జన్మించారు. ఆలయ దర్శనం తర్వాత శివుడు, మశన్నకి కలలో కనిపించి సకల జనులకు మంచి చేయు పుత్రుని జననం అవుతుందని చెప్పాడు.

**బాల్యం..**

మశన్నగారు జొన్నల బొగడ గ్రామంలో నూరు ఎకరాల పొలముగల పెద్ద రైతు మరియు గ్రామ పటేలుగా కూడా వ్యవహరించేవారు. కానీ అనక్షరాస్యరు. వారితో పాటు పట్వారిగా చిక్కపల్లి రామచంద్ర రావు ఉండేవారు. బాల్యంలో మహేంద్ర నాథ్ తన తండ్రికి చదువు రాదని బాధపడేవారు. తాను బాగా చదువుకొని తండ్రి బాధ్యతలు సరిగ్గా నిర్వహించాలని అనుకున్నారు.

**విద్యాభ్యాసం..**

జొన్నల బొగుడ గ్రామంలో పాఠశాల లేనందున తన మేనమామ ఊరు కోడేరులో ప్రాథమిక విద్యను పూర్తి చేశారు. పాట్వారి చిక్కపల్లి రామచంద్ర రావు ప్రోత్సాహం వలన హైదరాబాదు నగరంలో ఆది హిందూ సమాజ్ వారు స్థాపించిన హాస్టల్లో ఉండి ఉన్నత విద్యాభ్యాసం చేసి లా(న్యాయవాద) డిగ్రీ పొంది ఉన్నారు. మహాత్మ గాంధీ హైదరాబాదు వచ్చినప్పుడు తనకు ప్రజలు ఇచ్చిన విరాళాలను ఆ హాస్టల్ కట్టడానికి దానం చేశారు. అందువలన మహేంద్రనాథ్ గాంధీ చలువ వల్ల ఉన్నత విద్యాభ్యాసం పూర్తి చేసి, లా(న్యాయవాద) పట్టభద్రుని అయ్యాను అని నమ్మారు.

**న్యాయవాద వృత్తి..**

నాగర్ కర్నూల్ లో గల న్యాయస్థానంలో న్యాయవాద వృత్తిని ప్రారంభించి అక్కడే స్థిరనివాసం ఏర్పరుచుకున్నారు. కులం మతం ప్రమేయం లేకుండా సకల జనులలో కల పేదవారిని ఆదుకొని మరియు వారికి అండగా నిలిచి న్యాయాన్ని అందించారు. నిజాం నిరంకుశ పాలననుండి విముక్తి పొందిన తెలంగాణ రాష్ట్రంలో అప్పుడు వచ్చిన భూ సంస్కరణల చట్టాలు ఆసరాగా తీసుకొని దున్నేవాడిదే భూమి అన్న సదుద్దేశంతో కౌలు రైతులకు భూ యజమాన్యం, రైతు కూలీలకు బంజరు భూములు మంజూరు చేయడంలో శ్రీ మహేంద్రనాథ్ విశేష కృషి చేసి ఉన్నారు. అందువలన వారిని వకీల్ సాబ్ అని ప్రజలు పిలిచేవారు

**విద్యావ్యాప్తి..**

నాగర్ కర్నూల్ పట్టణంలో జాతీయ ఉన్నత పాఠశాలను స్థాపించి మరియు దానికి అనుసంధానముగా తాను, తన మిత్రుల సహకారంతో గ్రామాల నుండి వచ్చే పేద విద్యార్థుల భోజనము మరియు వసతి కొరకు భవనాలు అద్దెకు తీసుకొని హాస్టల్ నడిపించారు. అప్పుడు హైదరాబాదు రాష్ట్రంలో పాఠశాలలు తక్కువ ఉన్నందున పేద విద్యార్థులు రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చి అక్కడ విద్యాభ్యాసం చేసినట్లు తెలిసింది.

**నాగర్ కర్నూల్ ఎమ్మెల్యేగా సేవా కార్యక్రమాలు...**

1957 సంవత్సరంలో నాగర్ కర్నూల్ ద్వి సభ్య నియోజకవర్గం నుంచి ఏకగ్రీవంగా ఎమ్మెల్యేగా ఎన్నుకోబడ్డారు. 1962 సంవత్సరంలో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో రెండవసారి నాగర్కర్నూల్ ఎమ్మెల్యేగా అత్యంత మెజారిటీతో గెలిచారు. శాసనసభ్యుడిగా నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో పేద ప్రజలకు బంజరు భూములు, పేద విద్యార్థులకు ఉచిత విద్య, వసతి, ఉపాధి మరియు తాలూకా నిర్మాణ కార్యకర్తల సంఘం స్థాపించి మహాత్మా గాంధీ ఆశయ సాధనకు నిస్వార్థంగా ప్రయత్నించారు.

**ప్రముఖంగా మద్యపాన నిషేధము ఒక ఉద్యమంలా నడిపించారు.**

**అచ్చంపేట ఎమ్మెల్యేగా, మంత్రిగా సేవా కార్యక్రమాలు**

నాగర్ కర్నూల్ ఎమ్మెల్యేగా, వకీలుగా వారి కీర్తి ప్రతిష్టలు నలుదిశలలో వ్యాపించెను. అందువలన వారు అచ్చంపేట అసెంబ్లీ నియోజకవర్గం నుంచి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా అఖండ మెజారిటీతో గెలిచి పీవీ నరసింహారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అటవీ శాఖ, ఎక్సైజ్ మంత్రిగా, జలగం వెంగళరావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సాంఘిక సంక్షేమం, మార్కెటింగ్ శాఖ మంత్రిగా, ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రెవెన్యూ, పౌరసరఫరాల శాఖ, విద్యుత్ శక్తి, ఆర్థిక మంత్రిగా పనిచేసి ఉన్నారు. బడుగు బలహీనవర్గాల అభివృద్ధి కొరకు గురుకుల ఆశ్రమ పాఠశాలలను అచ్చంపేట పరిధిలో స్థాపించి ఆ ప్రాంత విద్యార్థుల విద్యాభివృద్ధికై విశేష కృషి చేసి ఉన్నారు. వారు సాంఘిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడు గురుకుల ఆశ్రమ పాఠశాలలను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నలుమూలల స్థాపించి ఉన్నారు. అంతేకాక వారు ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు ఆశ్రమ పాఠశాల సంఖ్య గణనీయంగా పెంచి వాటికి తగిన నిధులు సమకూర్చి ఉన్నారు. అందువలన, పెద్ద కొత్తపల్లి మండల కేంద్ర స్థానంలో స్థానిక నాయకులు బడుగు బలహీన వర్గాలకు విద్యాదాత అయినటువంటి మహాత్మ జ్యోతిబా ఫూలే, శ్రీ మహేంద్రనాథ్ ల విగ్రహాలను పక్క పక్కన పెట్టి ఈ ఇద్దరు ఆచార్యులను గౌరవింపదలిచారు.

మహాత్మా గాంధీ ఆశయ అనుసారముగా వినోబా బావే తలపెట్టిన, భూదాన ఉద్యమాన్ని, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో విస్తృతంగా ప్రచారం చేసి సాధ్యమైనన్ని చోట్ల ప్రజలకు భూస్వాములు స్వచ్ఛందంగా మిగులు భూములను పంచేలా నిజాయితీగా ప్రయత్నించారు. సర్వోదయ నాయకులు పూజ్యశ్రీ ప్రభాకర్ జీ ని జాతీయ ఉన్నత పాఠశాల నాగర్ కర్నూల్ రప్పించి, పెద్ద ఎత్తున బహిరంగ సభ ఏర్పాటు చేసి ప్రజలలో సర్వోదయ భావాలు పెంపొందించారు. రెవెన్యూ మంత్రిగా ఉన్నప్పుడు కొల్లాపూర్ కు దగ్గరగా ఉన్న మొలచింతలపల్లి గ్రామంలో కృష్ణానది జలాలను మళ్లించి దిగువనున్న గ్రామాలకు మంచినీరు, సాగునీరు అందించుటకు వారి ప్రణాళిక మరియు ఆలోచన సరళి ఆధారంగా చేసుకొని, అప్పటి నీరు పారుదల శాఖ అధికారులు, యోజన సిద్ధం చేసుకొని కాలక్రమంలో కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ యోజనగా మారి, ఇప్పుడు ప్రజలకు ఉపయోగపడుతున్న విషయం అందరికీ తెలిసిందే. గ్రామీణ ప్రాంతంలో ప్రజలను అంధకారంలో నెట్టిన అప్పటి పటేల్ పట్వారి వ్యవస్థను సమూలంగా రద్దుచేసి విప్లవాత్మకంగా గ్రామాధికారుల వ్యవస్థను అమలు చేసి ప్రజాస్వామ్యాన్ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో నిలబెట్టారు. రెవెన్యూ మంత్రిగా తాను తీసుకున్న ఈ నిర్ణయం తన రాజకీయ జీవితంలో అతిపెద్ద విజయంగా ఆయన చెప్పి ఉన్నారు. అప్పటి ముఖ్యమంత్రి గౌరవనీయులు నందమూరి తారక రామారావు ఆయన తీసుకున్న నిర్ణయాన్ని సమర్థించినందువల్లే అది అమలు జరిగిందని, సవినయంగా ఆ కీర్తి నందమూరి తారక రామారావుకి చేరుతుందని ఆయన స్పష్టంగా తెలిపి ఉన్నారు. రెవెన్యూ మంత్రిగా ప్రజలకు ప్రభుత్వము అతి దగ్గరగా ఉండవలెనని సదాశయంతో అశోక్ మెహతా కమిటీ సిఫారసులను అనుసరించి మండల వ్యవస్థ అమలుపరిచి మండలాల విభజన సమితి అధ్యక్షునిగా ఉండి ఇప్పుడు ఉన్న రెవెన్యూ వ్యవస్థను తీసుకురావడం జరిగింది. ఆర్థిక శాఖ మంత్రిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వరుసగా ఐదుసార్లు 1985 నుంచి 89 వరకు అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టి సకల జనుల కళ్యాణానికి పాటుపడడమే గాక రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేసి అందరి మన్నలకు పాత్రుడైనాడు. నాగర్ కర్నూల్, అచ్చంపేట నియోజకవర్గంలో మౌలిక వసతులు అయినా విద్యుత్తు, అసుపత్రి, పాఠశాలలు, బస్టాండులు, రోడ్లు, ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు ఏర్పాటు చేయడంలో ప్రముఖ భూమిక వహించారు. పదవులతో సంబంధం లేకుండ, నిత్యం ప్రజా సమస్యలపై పోరాడే పుట్టపాగ మహేంద్ర నాథ్ ఎంతైనా ఆదర్శవంతులు ఆయన అనుచరులుగా ఉన్న చాలామందిని శాసనసభ్యులుగా, జిల్లా పరిషత్ చైర్మన్ గా, జడ్పిటిసి, ఎంపీపీలుగా తీర్చి దిద్దిన కీర్తి ఆయనది.

**నీతి నిజాయితీ ఆయన ఎంచుకున్న మార్గం..**

నాదెండ్ల భాస్కరరావు గౌరవనీయులు ఎన్టీ రామారావు ప్రభుత్వాన్ని అప్రజాస్వామ్యకంగా కూలదోసి ముఖ్యమంత్రి అయినప్పుడు, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా న్యాయం ఎన్టీ రామారావు పక్షాన ఉందని వారిని సమర్థించి అసెంబ్లీలో స్పీకర్ బాగా రెడ్డి అనారోగ్యం పాలవడం వల్ల, మహేంద్రనాథ్ ప్రోటెం స్పీకర్గా ఎన్నిక కాబడి అత్యంత సమర్థవంతంగా అసెంబ్లీలో బల నిరూపణ జరిపించి గౌరవనీయులు ఎన్టీ రామారావు తిరిగి ముఖ్యమంత్రి అవ్వడంలో కీలక పాత్ర వహించారు. విశేషమేమంటే మహేంద్ర నాథ్ స్పీకర్ కావడం నాదెండ్ల భాస్కర రావు కూడా స్వాగతించడం గమనార్హం.

**భక్తి భావంతో కూడిన నిర్మల జీవితం..**

మహేంద్రనాథ్ తండ్రి మషన్న శివరామ దీక్షితులు అనే అచల సాంప్రదాయాన్ని ప్రచారం చేసిన నల్గొండ జిల్లాకు చెందినటువంటి గొప్ప గురువు వలన ప్రభావితులైన, శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి మనుమరాలైన పరమ పావన వేద స్వరూపిణి, మహాయోగిని ఈశ్వరమ్మ వారి భక్తుడైన దున్న ఇద్దాసు భక్తుడు. తండ్రి చూపెట్టిన భక్తి మార్గంలో మహేంద్ర నాథ్ ప్రతి సంవత్సరం వైశాఖ శుద్ధ ఏకాదశి నాడు ఈశ్వరమ్మ వారి పూజలు వారి స్వగృహంలో దున్న యుద్ధాసు మనుమడైన బసవయ్యచే జరిపించి వందలాది బీద ప్రజలకు అన్నదాన కార్యక్రమాలు జరిపించేవారు. ప్రతిరోజు ప్రొద్దున్నే శివ పూజలు చేసి తన కర్తవ్యాన్ని చిత్తశుద్ధితో నిర్వర్తించి, వకీలుగా, విద్యా దాతగా, పెత్తందారులను ఎదిరించి పేద ప్రజలకు భూములు ఇప్పించిన ధీమంతుడిగా, శాసనసభ్యుడిగా మరియు మంత్రిగా దైవ బలంతో ఎన్నెన్నో అవరోధాలను అవలీలగా ఎదిరించి జీవన సాఫల్యం పొందారు. జూలై 17వ తారీకు 2005 సంవత్సరంలో పరమ పావన తొలి ఏకాదశి రోజున పుట్టపాగ మహేంద్ర నాథ్ స్వర్గస్తులయ్యారు. వారి సతీమణి ఈశ్వరమ్మ భర్తకు అన్ని విధములుగా సహకరించి, ఇంటికి వచ్చిన అనేక మంది పేద ప్రజలకు కడుపునిండా అన్నం పెట్టి అన్నపూర్ణగా జనంచే పిలవబడ్డారు. పేద విద్యార్థులకు మహేంద్ర నాథ్ హాస్టల్ నడిపినప్పుడు ఈమె స్వయంగా వండి విద్యార్థులకు భోజనం వడ్డించారు. కష్టకాలంలో భర్తను, పిల్లలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ ఎల్లప్పుడూ భర్తకు తోడుగా ఉంటూ ఆది దంపతులైన శివపార్వతుల లాగా పవిత్ర జీవనం గడిపారు. భర్త చనిపోయిన కొన్ని సంవత్సరాలకు ఈశ్వరమ్మ స్వర్గస్తులయ్యారు. పరమ పవిత్రులైన ఈ దంపతుల దివ్య సమాధులు జొన్నల బొగుడ గ్రామంలో వారి వ్యవసాయ భూముల దగ్గర కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ కెనాల్ లో కృష్ణానది నీరు ప్రవహించే చోట న్యూఢిల్లీలో రాజుఘాట్ లో ఉన్న మహాత్మా గాంధీ సమాధి వలె నల్లటి గ్రానైట్ రాతితో శ్రీ మహేంద్రనాథ్ సమాధి నిర్మించబడ్డది. సాక్షాత్ పార్వతీదేవిని తలపించే ముఖవర్చస్సుతో ఎంతోమంది పేదలకు అన్నం పెట్టి అన్నపూర్ణగా పేరు తెచ్చుకున్న ఈశ్వరమ్మ సమాధి గులాబీ రంగు గల గ్రానైట్ రాతితో కుటుంబ సభ్యులు నిర్మించారు. జొన్నల బొగుడ గ్రామంలో పుట్టిన మహేంద్రనాథ్ వారి సతీమణి పెద్ద కొత్తపల్లి గ్రామంలో పుట్టిన ఈశ్వరమ్మ, కృషితో, పట్టుదలతో, కుల మత ప్రమేయం లేకుండా పేదలందరినీ ఆదరించి వారి పిల్లలకు చదువు చెప్పి, భోజనము మరియు వసతి కల్పించి, జాతీయ ఉన్నత పాఠశాల, ఐటిఐ కళాశాల స్థాపించి, భావితరాలను తీర్చిదిద్దారు. పెత్తందారులను ఎదిరించి కౌలు రైతులకు భూ యజమాన్యం, నిరుపేదలకు బంజరు భూములు ఇప్పించి శ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి మనుమరాలైన ఈశ్వరమ్మ వారి విప్లవాత్మక భక్తి భావనలు, సామాజిక అసమానతలను పక్కకు పెట్టి కుల నిర్మూలనకై కంకణం కట్టుకొని ప్రజలందరికీ జ్ఞానబోధ చేసి, గ్రామ గ్రామాలు తిరిగి పేద ప్రజల సమస్యలకు పరిహారం చెప్పి స్వయంగా అమ్మవారు ఎంతో మంది రోగులకు ఆరోగ్యాన్ని ప్రసాదించి, ఆధ్యాత్మిక సామాజిక స్ఫూర్తితో ఆరోగ్యకర సమ సమాజాన్ని నిర్మించదలచిన ఆమె ఆశీస్సులతో ఈశ్వరమ్మ మహేంద్రనాథ్ పవిత్రమైన తమ జీవితాన్ని ప్రజలకి అంకితం చేశారు. మహేంద్రనాథ్ చేసిన సేవలను స్మరించుకుంటూ స్థానిక ప్రజలు జొన్నలు బొగుడ, పెద్దకొత్తపల్లి, తిమ్మాజీపేట, మిడ్జిల్ గ్రామాలలో మరియు నాగర్ కర్నూల్, అచ్చంపేట పట్టణములలో ప్రముఖ కూడలిలో వారి నిలువెత్తు విగ్రహాలను ప్రజలు తమ సొంత సొమ్ముతో నిర్మించి వారి జయంతి మరియు వర్ధంతి రోజున సమావేశాలు ఏర్పాటు చేసి వారు చేసిన సేవలు ఇప్పటికీ స్మరించుకుంటూ భావితరాల నాయకులకు ఆదర్శం కావాలని కోరుకుంటూ వారిని అమరజీవి అని తెలియజేయడమైనది

# కొత్తగా విధించిన 10శాతం సుంకాన్ని తగ్గించాలి

**అమెరికాతో చర్చల సందర్భంగా భారత్ డిమాండ్**

న్యూఢిల్లీ,జూన్9(జై భీమ్ న్యూస్):

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్ని దేశాల దిగుమతులపై 10 శాతం బేస్‌లైన్ టారిఫ్ విధించాడు.. ఈ నేపథ్యంలో జులై 9వ తేదీ నాటికి ఈ పన్నులు అమలులోకి వస్తాని ఏప్రిల్ 2వ తేదీన యూఎస్ ప్రెసిడెంట్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో న్యూఢిల్లీ- వాషింగ్టన్ మధ్య వాణిజ్య ఒప్పందం కొనసాగుతుంది. జూన్ 4వ తేదీన అమెరికా వాణిజ్య ప్రతినిధి బ్రెండన్ లించ్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం ఢిల్లీకి చేరుకుంది. ఒప్పందాల అంశంపై రెండు దేశాల మధ్య ఐదోసారి ముఖాముఖి చర్చలు జరిగాయి. ఇక, ఈ సందర్భంగా అమెరికా కొత్తగా విధించిన 10 శాతం బేస్‌లైన్ సుంకాన్ని తొలగించడమే కాకుండా.. జులై 9 నుంచి ప్రతిపాదిత 16 శాతం అదనపు సుంకాన్ని కూడా అమలు చేయకూడదని భారత్ డిమాండ్ చేసింది. అమెరికా ఈ సుంకాలను తొలగించకపోతే, అమెరికన్ వస్తువులపై ప్రతీకార సుంకాలను కొనసాగించే హక్కు కూడా తమకు ఉంటు-ందని ఈ సమావేశంలో భారత ప్రతినిధులు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముందు ఉంచారు. అలాగే, జూన్ 10వ తేదీన కూడా ఢిల్లీలో మరోసారి భారత ప్రతినిధులతో ఈ బృందం సమావేశం కానుంది. కాగా, ఇరు దేశాల మధ్య ఒప్పందాలపై ఒక సీనియర్ అధికారి మాట్లాడుతూ.. అమెరికా అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ, భారతదేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ అని అన్నారు. ఇటువంటి పరిస్థితిలో, ఏదైనా ఒప్పందం సమతుల్యంగా, ప్రజలకు ఆమోదయోగ్యంగా ఉండాలి అని సూచించారు. అమెరికా కూడా ప్రతిస్పందిస్తే, యూఎస్ వస్తువులకు తన మార్కెట్‌ను మరింతగా తెరవడానికి సిద్ధంగా ఉన్నామని భారత్ సూచించింది.. మా వాణిజ్యం పోటీ-తత్వం కాదు, పరిపూరకమైందని సదరు అధికారి తెలిపారు.

# సుదర్శన్ రెడ్డి అనుచరుల రాజీనామా

**నేడు బోధన్ బంద్‌కు పిలుపు**

బోధన్,జూన్9(జై భీమ్ న్యూస్):

నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల మధ్య భగ్గుమంటున్నారు. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి రాకపోవడంతో సుదర్శన్ రెడ్డి అనుచరులు ఆందోళనకు దిగారు. బోధన్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ పార్టీ, పదవులకు మూకుమ్మడిగా రాజీనామా చేశారు. మంగళవారం బోధన్ బందుకు కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. సుదర్శన్ రెడ్డి అనుచరులు రాజీనామా పత్రాలను టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అందజేయడానికి హైదరాబాద్ కు బయలుదేరారు. సీనియర్లను కాదని కొత్తగా పార్టీలోకి వచ్చిన వారికి మంత్రి పదవులు ఇచ్చారని సుదర్శన్ రెడ్డి అనుచరులు మండిపడుతున్నారు. లోకల్ బాడీ ఎన్నికలలోపు సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వకపోతే బోధన్, నిజామాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేస్తామని సుదర్శన్ రెడ్డి అనుచరులు హెచ్చరించారు.

# ఆర్టీసిని గట్టెక్కించిన ఘనత కాంగ్రెస్‌దే

**గత ప్రభుత్వం వదిలించుకోవాలని చూసింది**

**సూర్యాపేటలో 45 ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించిన భట్టి**

సూర్యాపేట,జూన్9(జై భీమ్ న్యూస్):

గతబిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆర్టీసీని పూర్తిగా మూసేయాలని చూసారని, కానీ కాంగ్రెస్ వల్లే ఆర్టీసీ బతికిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. గత పాలకులు ఉంటే ఆర్టీసీ ఎప్పుడో కనుమరుగయ్యేదన్నారు. సూర్యాపేట ఆర్టీసీ డిపోలో 45 ఎలక్ట్రిక్ బస్సులను మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలసి భట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన..మహాలక్ష్మీ పథకంలో ఆర్టీసీ గట్టెటెక్కిందన్నారు. కాలుష్య రహిత తెలంగాణ లక్ష్యంతో పనిచేస్తున్న ఆర్టీసీకి అభినందనలు తెలిపారు. గత ప్రభుత్వం ఆర్టీసీని వదిలించుకుని ప్రయత్నం చేసింది. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆర్టీసీని కాపాడే ప్రయత్నం చేస్తుంది. ఓఆర్ఆర్ పరిధిలో 2,800 ఈవీ బస్సులను తీసుకొచ్చాం. రాష్ట్ర వ్యాప్తంగా ఈవీ బస్సులను దశల వారిగా ప్రవేశపెడతాం. మహాలక్మి పథకాన్ని విజయవంతంగా నడుపుతున్నాం. దేశంలో విజయవంతంగా నడిపిన రాష్ట్రం లేదు . 182 కోట్ల జీరో ఉచిత టిక్కెట్లు- ఇచ్చాం. 6088 కోట్ల రూపాయలు మహాలక్మి పథకం కింద ఆర్టీసీకి చెల్లించాం. మహాలక్మి పథకంతో ఆర్టీసీని ఆర్థికంగా పరిపుష్టి చేశాం. లేదంటే ఆర్టీసీకి ఆర్థికంగా నిలదొక్కుకునే పరిస్థితి ఉండేది కాదని అన్నారు భట్టి విక్రమార్క. మహాలక్ష్మి పథకం పేరిట ఉచిత ప్రయాణంతో కొందరు ఆందోళన చెందారని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. మహిళలు ఉచిత ప్రయాణం చేసినా ప్రభుత్వం ఆర్టిసికి డబ్బులు చెల్లించిందని అన్నారు. ఆర్టిసిలో ప్రయాణించిన మహిళలకు 182 కోట్ల జీరో టికెట్లు జారీ చేసిందని తెలియజేశారు. ఆర్టిసికి ప్రభుత్వం రూ. 6,088 కోట్లు- చెల్లించిందని, ఆర్టిసి బస్సులు పూర్తి సామర్థంతో నడుస్తున్నాయని చెప్పారు. పూర్తి సామర్థంతో నడుస్తున్నందునే ఆర్టిసి నిలదొక్కుకుందని పేర్కొన్నారు. మారిన పరిస్థితులకు అనుగుణంగా ఆర్టిసిని ఆధునీకరిస్తున్నామని, ప్రజా ప్రభుత్వం చొరవతోనే ఆర్టిసి లాభాల బాటతో నడుస్తోందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం లేకపోతే ఆర్టిసి సంస్థ ఉండేది కాదని, హైదరాబాద్ ను కాలుష్య రహితంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఓఆర్ఆర్ లోపల 2,800 బ్యాటరీ బస్సులు తీసుకు వచ్చాం అని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు పద్మావతి , సామెల్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్ , ఎస్పీ నరసింహ, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి పాల్గొన్నారు. బస్సులు ప్రారంభించిన తర్వాత బస్సులో మంత్రులు,ఎమ్మెల్యేలు ప్రయాణించారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# అఖిల్ అక్కినేని వెడ్డింగ్ రిసెప్షన్








### రాజకీయ, సినీ ప్రముఖుల హాజరు

అఖిల్ అక్కినేని వెడ్డింగ్ రిసెప్షన్ అన్నపూర్ణ స్టూడియోస్‌లో సందడిగా జరిగింది. ఈ వేడుకకు సంబంధించిన కొన్ని ఫొటోలను 'అన్నపూర్ణ స్టూడియోస్' సంస్థ సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. ప్రస్తుతం అవి వైరల్‌గా మారాయి. అఖిల్- జైనబ్ వివాహం ఈ నెల 6న శుక్రవారం నాగార్జున నివాసంలో జరిగిన సంగతి తెలిసిందే. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, సినీ అగ్ర కథానాయకుడు మహేశ్‌బాబు దంపతులు, కోలీవుడ్ హీరో సూర్య, డైరెక్టర్ వెంకీ అట్లూరి తదితరులు వధూవరులను ఆశీర్వదించారు. మరికొందరు సినీ ప్రముఖులతోపాటు- రాజకీయ నాయకులు, క్రీడాకారులు విచ్చేశారు. హైదరాబాద్ నగరంలో పుట్టి పెరిగిన జైనబ్ పలు వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. థియేటర్ ఆర్టిస్ట్‌గా, పెయింటర్‌గానూ ఆమెకి మంచి పేరుంది. పలు దేశాల్లో ఆమె తన పెయింటింగ్స్‌తో ప్రదర్శనలు నిర్వహించారు. ఆమె సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ కూడా! కొన్నేళ్లుగా అఖిల్... జైనబ్ ప్రేమలో ఉన్నారు. ఇరు కుటుంబాల అంగీకారంతో ఈ ఇద్దరూ పెళ్లితో ఒక్కటయ్యారు.



## నీ ప్రేమ నిరంతర ప్రయాణం

### విఘ్నేష్‌కు విషెస్ చెప్పిన నయనతార

కోలీవుడ్ రొమాంటిక్ కపుల్స్‌లో లేడీ సూపర్ స్టార్ నయనతార, దర్శకుడు విఘ్నేశ్ శివన్ జంట ఒకటి. సుమారు ఏడేండ్ల పాటు- ప్రేమించుకున్న వారు పెద్దల అంగీకారంతో వివాహ బంధంతో ఒకటయ్యారు. పెళ్ళైన 4 నెలలకే సరోగసి పద్ధతి ద్వారా నయన్, విఘ్నేశ్ శివన్ దంపతులు కవల పిల్లలకు తల్లిదండ్రుల య్యారు. ఇక నేడు ఈ జంట మూడో పెళ్లిరోజు. ఈ సందర్భంగా విఘ్నేశ్ శివన్‌కు నయన్ సోషల్ మీడియా ద్వారా స్పెషల్‌గా పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపింది. విఘ్నేశ్‌పై తనకున్న ప్రేమను వ్యక్తపరుస్తూ.. క్యూట్ ఫొటోలను కూడా పంచుకుంది..ఒకరిపై ఒకరు అంతగా ఎలా ప్రేమ చూపుతారే? ఇది ఎప్పటికీ సమాధానం దొరకని ఆశ్చర్యపరిచే విషయం. కానీ.. నీ రూపంలో దానికి నాకు సమాధానం దొరికింది. నీ ప్రేమను వర్ణించడానికి నాకు మాటలు చాలవు. నా మనసు కోరుకునే ప్రేమవు నువ్వు. ఇద్దరిగా ప్రారంభమైన మన ప్రయాణం నలుగురుగా మారింది. ఇంతకు మించి కోరుకోవడానికి ఏముంది. స్వచ్ఛమైన ప్రేమ ఎలా ఉంటుందో నువ్వు నాకు చూపించావు. నా జీవిత భాగస్వామికి పెళ్లి రోజు శుభాకాంక్షలు' అంటూ నయనతార శుభాకాంక్షలు తెలిపింది. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. అవి చూసిన నెటిజన్లు నయన్- విఘ్నేశ్ జంటకు శుభాకాంక్షలు చెబుతున్నారు.



## డెహ్రాడూన్ చేరుకున్న చిరంజీవి అనిల్ రావిపూడి టీం




టాలీవుడ్ స్టార్ యాక్టర్ చిరంజీవి ప్రస్తుతం బ్యాక్ టు- బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. ఇప్పటికే బింబిసార ఫేం మల్లిడి వశిష్ఠ దర్శకత్వంలో నటిస్తున్న విశ్వంభర షూటింగ్ పూర్తి చేశాడు. విశ్వంభర మూవీ విడుదలకు సంబంధించిన కొత్త అప్‌డేట్ రావాల్సి ఉంది. మరోవైపు అనిల్ రావిపూడి డైరెక్షన్‌లో చిరంజీవి నటిస్తున్న మెగా 157 ప్రాజెక్ట్ కూడా సెట్స్‌పైకి వెళ్లింది. ఇప్పటికే ఓ షెడ్యూల్ పూర్తయినట్టు- వార్తలు కూడా వచ్చాయి. తాజాగా చిరంజీవి అనిల్ రావిపూడి టీం డెహ్రాడూన్‌లో ల్యాండ్ అయింది. మెగా 157 నెక్స్ట్ షెడ్యూల్ డెహ్రాడూన్‌లో ప్లాన్ చేసింది అనిల్ రావిపూడి టీం. ఎప్పుడో మొదలైన విశ్వంభర కోసం చాలా కాలంగా ఎదురుచూస్తూ నిరాశలో ఉన్న అభిమానులలో అనిల్ రావిపూడి జెట్‌స్పీడ్‌లో మెగా 157 మూవీ షూటింగ్ కొనసాగిస్తూ ఫుల్ జోష్ నింపుతున్నాడు. ఈ సినిమాను షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి, చిరంజీవి కుమార్తె సుస్మిత సంయుక్తంగా నిర్మిస్తున్నారు. చిరంజీవి ఈ చిత్రంలో తన రియల్ లైఫ్ నేమ్ శంకర్ వరప్రసాద్ పాత్రలో కనిపించనున్నాడు. ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నాడు.



## 'పయనం' ప్రారంభం

రోటి కపడా రొమాన్స్ చిత్రంతో కథానాయకుడిగా తనకంటూ ఓ గుర్తింపు పొందిన సుప్రజ్ హీరోగా, 'జనక అయితే గనక' చిత్రంలో తన అభినయంతో మెప్పించిన సంగీర్తన విపిన్ నాయికగా నటిస్తున్న నూతన చిత్రం 'పయనం' ఆదివారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. ఛాయచిత్రాలు పతాకంపై చందురామ్ దర్శకత్వంలో స్వర్ణ కమల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. హీరో, హీరోయిన్లపై చిత్రీకరించిన ముహూర్తపు సన్నివేశానికి ప్రముఖ కొరియోగ్రాఫర్ రఘు మాస్టర్ క్లాప్ నివ్వగా, నటుడు, సంగీత దర్శకుడు రఘు కుంచె కెమెరా స్విచాన్ చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ.. 'ఇదొక కొత్త కాన్సెప్ట్‌తో రూపొందిస్తున్న చిత్రం.. డ్రామా సస్పెన్స్ థ్రిల్లర్‌గా తెరకెక్కనున్న ఈ చిత్రంలో ఆడియన్స్‌ను సర్‌ప్రైజ్ చేసే అంశాలు చాలా ఉంటాయి. అవసరాల శ్రీనివాస్ మా చిత్రంలో ఓ ముఖ్యపాత్రలో కనిపిస్తారు. అంతేకాదు ప్రతి పాత్ర ఎంతో సహజంగా ఉంటుంది' అని అన్నారు. నిర్మాత మాట్లాడుతూ.. "ఈతరం ప్రేక్షకులు మెచ్చే అంశాలతో రూపొందుతున్న ఓ వైవిధ్యమైన చిత్రమిది. మంచిర్యాల, తమిళనాడు, ఒరిస్సా పరిసర ప్రాంతాల్లో చిత్రీకరణ పూర్తిచేస్తాం' అని తెలిపారు.

HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEE,TV.COM